
# మన్నెంలో...

సంపుటి 21 సంచిక 4

అక్టోబర్ - డిసెంబరు - 2017

## ఆదివాసీ సంవాద్



**నూతన సంవత్సర శుభాకాంక్షలు**

ప్రైవేటు సర్క్యులేషన్ కొరకు

## సంపాదకీయం

డిసెంబరు వచ్చిందంటే ఆదివాసీ ప్రాంతాలలో పంట కోతల సమయం వచ్చిందని అర్థం. శవాల మీద రాబందులు వాలినట్లుగా ఆదివాసీ ప్రాంతాలపై షావుకారులు వాలిపోతారు. ఆదివాసీ ప్రాంతాలలో పేదరికం, పోషకాహారలేమి, రక్తహీనతలకు ప్రధాన కారణం వారి వ్యవసాయ ఉత్పత్తుల దోపిడి. దీనిని నిలువరించే, ఖండించే శాసనాలు లేకపోలేదు. కాని అవి అమలుగాకపోవడమే సమస్య. విశాఖ ఆదివాసీ ప్రాంతంలో 'రాజ్‌మా' పంటను గూర్చిన వ్యాసం మనకు ఈ సంగతులు తెలియజేస్తుంది.

తమ కోసం వచ్చిన చట్టాలను అవగాహన చేసుకొని వాటి ఫలితాలు పొందాలంటే ఆదివాసీ సమాజం అటు న్యాయ విజ్ఞాన చైతన్యాన్ని, ఇటు సంఘ చైతన్యాన్ని జమిలిగా కలిపి పొందవలసి వుంది. 'ఆదివాసీ సంవాద్' వేదిక ఏర్పడింది ఈ జంట లక్ష్యాలను సాధించడానికే.

ఆదివాసీలకు సంబంధించి వచ్చిన చట్టాలలో విప్లవాత్మక చట్టం పంచాయితీరాజ్ షెడ్యూల్ ప్రాంతాల విస్తరణ చట్టం (పెసా). ఆదివాసీ ప్రాంతాలలో ఆదివాసీల పాలనకు ఒక రూపం ఇచ్చిన చట్టం పెసా. ముందు చెప్పినట్లుగానే అమలు కాని చట్టాలలో ఇది కూడా ఒకటి. పెసా చట్టం అమలుకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపొందించిన నియమాలను అవగాహన చేసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. ఈ సంచికలో ఆదివాసీ చదువరులు, యువజనులు ప్రజలకు సంబంధించిన చాలా విలువైన సమాచారాన్ని "మన్నెంలో" మీకు అందిస్తున్నది.

ఇందులో....


ఆదివాసీ సంవాద్ ........................................ 1

తెలుగు రాష్ట్రాల్లో ఉపాధి హామీ పథకం – సుప్రీమ్‌కోర్ట్ మధ్యంతర ఉత్తర్వుల అమలు తీరు ..... 7

రాజ్‌మా సాగు సాగేనా?........................................ 10

వాల్టా అమలులో మాత్రం ఉల్టా ........................................ 14

సమాచార హక్కు చట్టంపై సర్వే ........................................ 16

'పెసా' చట్టం అమలుకు మార్గదర్శకాలు ........................................ 18

వార్తలు విశేషాలు........................................ 31


'మన్నెంలో...' ప్రచురింపబడే వ్యాసాల్లోని అభిప్రాయాలు ఆయా రచయితలవి మాత్రమే. పత్రిక వాటితో ఏకీభవించిందని అనుకోరాదు.


**ఎడిటోరియల్ టీం**

పి.యస్. అజయ్‌కుమార్
ఎల్. మల్లిక్
పి. రఘు
పి. త్రినాధరావు
టి. కాంతారావు

**అడ్వైజరీ కమిటీ**

కె. గంగారావు
ఇ. మహాలక్ష్మి
బి. సూర్యం
బి. చక్రధర్
ఎ. సూర్యనారాయణ
ఎ. కృష్ణారావు
పి. గున్నమ్మ

**చిత్రకారులు**

బి. హరి



**ప్రచురణకర్త**

'పరిచయ్'
ప్లాట్ నెం. 110, ఎండాడ
సెనోరా బీచ్ రిసార్ట్స్ దగ్గర
విశాఖపట్నం – 530 045
ఫోన్ : 0891–2526663
2735332
e-mail : mannemlo@laya.org.in
Web : www.laya.org.in

**ముద్రణ**

**రియల్‌టైమ్ కంప్యూటర్ సర్వీసెస్**
29–42–18,
ఎస్.బి.ఐ. కోలని
జడ్జికోర్టు ఎదురుగా
విశాఖపట్నం – 530 020
ఫోన్ : (0891) 2565270





# ఆదివాసీ సంవాద్

**పరిచయం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని, తూర్పు గోదావరి జిల్లా, అడ్డతీగల గ్రామంలో గల వనమూలికా వైద్య కేంద్రమైన 'వనంతరం'లో నవంబరు 8, 9, 2017 తేదిలలో రెండు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో 'ఆదివాసీ సంవాద్' నిర్వహించబడింది. కార్యక్రమాన్ని, ఆదివాసీ సంఘాల సమాఖ్య విజయనగరం జిల్లా ప్రతినిధి జయప్రకాష్ ప్రారంభిస్తూ, సంవాద్ వివరాలను తెలియజేసారు.

భారత ఆదివాసీ సమాజంలో గల వివిధ సమస్యలపై ఆయా తెగల ప్రతినిధులంతా కలసి చర్చించుకోవడానికి తమకు తాముగా ఏర్పరచుకొన్న ఒక ఉమ్మడి చర్చా వేదికే ఆదివాసీ సంవాద్. ఇది 1995వ సంవత్సరంలో ప్రారంభమైంది. ఇప్పటి వరకూ నాలుగు జాతీయ స్థాయి ప్రధాన ఆదివాసీ సంవాద్ (కన్వెంక్షన్స్)లు దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఆయా స్థానిక ఆదివాసీ ప్రతినిధులు, సంస్థలచే నిర్వహించబడ్డాయి.

భారత ఆదివాసీ సమాజంలో గల వివిధ సమస్యలపై ఆయా తెగల ప్రతినిధులంతా కలసి చర్చించుకోవడానికి తమకు తాముగా ఏర్పరచుకొన్న ఒక ఉమ్మడి చర్చా వేదికే ఆదివాసీ సంవాద్. ఇది 1995వ సంవత్సరంలో ప్రారంభమైంది. ఇప్పటి వరకూ నాలుగు జాతీయ స్థాయి ప్రధాన ఆదివాసీ సంవాద్ (కన్వెంక్షన్స్)లు దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఆయా స్థానిక ఆదివాసీ ప్రతినిధులు, సంస్థలచే నిర్వహించబడ్డాయి. వాటికి కొనసాగింపుగా అనేక ప్రాంతీయ సదస్సులు వేరు వేరు రాష్ట్రాల్లో జరిగాయి. ప్రధాన సదస్సులు వరుసగా 1995, 1999, 2005 మరియు 2011 సంవత్సరాలలో జరిగాయి. వాటి వివరాలు

**మొదటి ఆదివాసీ సంవాద్ :** 1995లో మొట్టమొదటి ఆదివాసీ సంవాద్ ఒరిస్సా రాష్ట్రంలోని కోరాపుట్ జిల్లా, జిమ్మిగూడ గ్రామంలో స్థానిక ఆదివాసీ ప్రజా సంఘమైన 'లోక్ యునానియన్ సంఘ్' (LUS) ఆధ్వర్యంలో జరిగింది. దేశంలోని వివిధ ప్రాంతాల ఆదివాసీ తెగలు తమ తమ సమస్యలు, ఆర్థిక స్థితిగతులపై సమగ్రంగా చర్చించుకొని, పరిష్కార ప్రణాళికను రూపొందించుకోవడానికి ఒక వేదికను ఏర్పరచుకోవడమే దీని ప్రధాన లక్ష్యం. ఈ సదస్సు ***'ఆదివాసీల గుర్తింపు, భూమి, అడవి మరియు పరిపాలన'*** అనే నాలుగు కీలకాంశాలపై దృష్టిని కేంద్రీకరించింది.

**రెండవ ఆదివాసీ సంవాద్ :** 1999 సం॥లో ఒరిస్సా రాష్ట్రంలోని కోరాపుట్ జిల్లా, పుట్సిల్ గ్రామంలో ఆదివాసీ సమస్యల పరిష్కారానికి పనిచేస్తున్న కొంతమంది స్థానిక వ్యక్తులు మరియు సంస్థలు కలసి రెండవ సదస్సును నిర్వహించాయి. ఈ సదస్సు ప్రధానంగా ***'ఆదివాసీల పరిపాలన - ప్రత్యామ్నాయాలు'*** మరియు ***'ఆదివాసీలకు ఒక ప్రత్యేక విధాన ఆవశ్యకత'*** అనే రెండు అంశాలపై దృష్టిని కేంద్రీకరించి, చర్చలు చేపట్టింది.

**ఆశ ఆలి మీద, ఆధారము చాప మీద**

**మూడవ ఆదివాసీ సంవాద్ :** 2005వ సంవత్సరం, ఫిబ్రవరి నెలలో తూర్పు గోదావరి జిల్లా, అడ్డతీగల గ్రామంలోని ఇదే 'వనంతరం' (వనమూలికా వైద్య కేంద్రం)లో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక ఎన్.జి.ఓ. లయ సహకారంతో జరిగింది. ఈ సదస్సు ***'గతంలో జరిగిన చర్చల పునః సమీక్షతో పాటు మారుతున్న పరిస్థితుల్లో ప్రస్తుత ఆదివాసీ సమాజాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్న సరిక్రొత్త సవాళ్ళ పరిశీలన'*** అనే అంశంపై తన సమగ్ర దృష్టిని కేంద్రీకరించింది.

**నాల్గవ ఆదివాసీ సంవాద్ :** 2011వ సంవత్సరం, డిశెంబరు నెలలో గుజరాత్ రాష్ట్రంలోని, సోన్గఢ్ ప్రాంతంలోని ఒక సేవా సంస్థ ఎల్.ఎ.హెచ్.ఆర్.సి. (LAHRC) ఆధ్వర్యంలో జరిగింది. ఈ సదస్సు ప్రధానంగా ***'ఆదివాసీ స్వయం - పరిపాలన, రాజ్యాంగపరమైన హక్కులు మరియు చట్టాల అమలు'*** అనే అంశంపై చర్చించింది.

**ప్రస్తుత సదస్సు వివరాలు :** రాష్ట్ర విభజన తరువాత నేడు మరో రాష్ట్ర స్థాయి ఆదివాసీ సంవాద్ ఇదే 'వనంతరం'లో జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు ఆదివాసీ జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల నుండి దాదాపుగా 200 మంది, ముఖ్యంగా 185 మంది ఆదివాసీ యువతీయువకులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ సంఘాల సమాఖ్య గౌరవ అధ్యక్షులు ఆరిక కృష్ణారావు, అధ్యక్షులు బిడ్డిక సూర్యం, ఉపాధ్యక్షులు మోహనరావు, కార్యదర్శి పండా బొంజుబాబు, కోశాధికారి ఎన్. నాగేష్, సమాఖ్య ఇతర ప్రతినిధులు పి. తమ్మయ్య, నందా చంద్రావతి, మహాలక్ష్మి, ఎమ్. నర్సమ్మ, కమలాకర్, కె. కాంతమ్మ, జె. ఇందిర, ఎన్. గిరిజ, కె. జయమ్మ, ఎ. రాజారావు మరియు ఇతర సామాజిక కార్యకర్తలు చుక్కా సంతోష్ కుమార్, అబ్బాయి రెడ్డి, మంగి రెడ్డి, పోలోజు నాగేశ్వరరావు, తెల్లం శేఖర్, ఆదివాసీ ప్రజా ప్రతినిధులు అడ్డతీగల ఎం.పి.పి. అన్నం సత్తిబాబు, సర్పంచ్ పప్పుల చిట్టమ్మ, వై. రామవరం ఎం.పి.పి. వెంకటలక్ష్మి మరియు లయ సంస్థ సిబ్బంది ఇంకా అనేకులు దీనిలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రాజెక్టు మానిటరింగ్ ఆఫీసర్ మరియు సీనియర్ న్యాయవాది డా॥ పల్లా త్రినాధరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ రెండు రోజుల సదస్సుకు పి. తమ్మయ్య ముఖ్య వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

**ప్రధానాంశం :** ***'ఆదివాసీ సమాజ అభివృద్ధి - యువత నాయకత్వం'*** అనే అంశంపై ఈ రెండు రోజుల సదస్సు ప్రధానంగా చర్చించింది. ఐదు జిల్లాల నుండి విచ్చేసిన ఆదివాసీ యువ సామాజిక కార్యకర్తలు మరియు నాయకులు ఆదివాసీల ఉనికి, గుర్తింపు, సంస్కృతి, సంప్రదాయాలు, ఆట, పాటలు, పండుగలు, కట్టుబాట్ల రక్షణ, వ్యవసాయం, విద్య, వైద్య రంగాల్లోని ఆదివాసీ సుస్థిర విధానాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో నేడు ఆదివాసీ యువత ఎదుర్కొంటున్న సవాళ్ళు, యువత నాయకత్వము, స్వయం-పాలన, గ్రామాభివృద్ధి, స్థానిక వనరులపై ఆదివాసీల హక్కులు, ముఖ్యంగా రాజ్యాంగపరమైన, చట్టబద్ధమైన వివిధ రకాల హక్కుల అమలులో లోపాలు వంటి పలు అంశాలపై కూలంకషంగా చర్చించారు.

**ఐదు జిల్లాల నుండి విచ్చేసిన ఆదివాసీ యువ సామాజిక కార్యకర్తలు మరియు నాయకులు ఆదివాసీల ఉనికి, గుర్తింపు, సంస్కృతి, సంప్రదాయాలు, ఆట, పాటలు, పండుగలు, కట్టుబాట్ల రక్షణ, వ్యవసాయం, విద్య, వైద్య రంగాల్లోని ఆదివాసీ సుస్థిర విధానాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో నేడు ఆదివాసీ యువత ఎదుర్కొంటున్న సవాళ్ళు, యువత నాయకత్వము, స్వయం-పాలన, గ్రామాభివృద్ధి, స్థానిక వనరులపై ఆదివాసీల హక్కులు, ముఖ్యంగా రాజ్యాంగపరమైన, చట్టబద్ధమైన వివిధ రకాల హక్కుల అమలులో లోపాలు వంటి పలు అంశాలపై కూలంకషంగా చర్చించారు.**



## కార్యకర్తల చర్చలు మరియు అనుభవాల పంపిణీ



మొదటి రోజు చర్చావేదికలో సీనియర్ కార్యకర్తలంతా సేవా రంగంలో తమ అనుభవాలను మరియు సాధించిన విజయాలను పంచుకొన్నారు. ఐదు జిల్లాల ఆదివాసీలు ఇలా ఒకే వేదికపైకి రావడాన్ని తమలోని ఐక్యమత్యానికి



ఒక మంచి ప్రతీకగా భావించారు. ఆదివాసీలు తమ సంప్రదాయ విలువలను కాపాడుకుంటూ, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఎదిగితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమని వీరు తలంచారు. రాజకీయమైన నాయకత్వం అశాశ్వతమని, సామాజిక సేవాపరంగా ఎదిగే నాయకత్వమే సుస్థిరమని, నేటి యువత దీన్ని అలవరచుకోవాలని పలువురు భావించారు.

శ్రీ పి. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతాలలో హక్కుల సాధన కొరకు ముఖ్యంగా భూమి బదిలీ నియంత్రణ (ఎల్.టి.ఆర్.) మరియు అటవీ హక్కుల చట్టాల అమలుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తాము పశ్చిమ గోదావరి జిల్లాలో 10 వేల ఎకరాల అటవీ భూమిని పోరాడి సాధించగలిగామన్నారు. అయితే ఈ క్రమంలో ఎక్కువ మంది అధికారులు గిరిజనేతరులకే అనుకూలంగా ఉంటూ, తిరిగి గిరిజనులపైనే అక్రమ కేసులు బనాయిస్తున్నారని, ఈ పరిస్థితుల్లో మార్పు కోసం మరింతమంది చదువుకొన్న ఆదివాసి యువత సేవా రంగంలోకి రావాలని, రాజకీయాలకు అతీతంగా చట్టబద్ధమైన పోరాటాన్ని చేపట్టాలని, తద్వారా గ్రామాభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు.

శ్రీ బిడ్డిక సూర్యం, "ఆదివాసీల ఉనికికి ఎంతో కీలకమైన, మనకు మాత్రమే సొంతమైన ఎన్నో రకాల సంస్కృతిసంప్రదాయాలు మరియు ఆచార, వ్యవహారాలు, కట్టుబాట్లు మరియు వాటి ప్రాముఖ్యతను, అలాగే స్థానిక వనరులపై ఆదివాసీలకు గల రాజ్యాంగబద్ధమైన హక్కులు, చట్టాలు, స్వయం-పాలనల ఆవశ్యకతను రేపటితరం నాయకులైన యువతకు తెలియజెప్పి, గ్రామాభివృద్ధిలో వారిని భాగస్వాములను చేయాలన్న ముఖ్య ద్యేయంతోనే ఈ ఆదివాసీ సంవాద్ ఏర్పడింది" అన్నారు.

శ్రీ ఆరిక కృష్ణారావు మాట్లాడుతూ, ఆదివాసీ సంవాద్ అంటే అన్ని రకాల ఆదివాసీ తెగల ప్రతినిధులు ముఖ్యంగా యువత ఒక చోటుటు చేరడంగా చెప్పుకోవచ్చని, ఏ సమాజ అభివృద్ధికైనా యువత పాత్ర చాలా కీలకమని అన్నారు. ప్రస్తుతం ఏజన్సీ యువత పట్టణాల మోజులో పడి పల్లెల్లోని తమ సంస్కృతి, సంప్రదాయాలను, చివరకు పంటల నుండి ఆహారపు అలవాట్లు వరకూ, వేష, భాషల నుండి కట్టు, బొట్టూ ప్రతిఒక్కటి విస్మరిస్తున్నారని, అలాగే చదువు పేరుతో తమ గ్రామాల నుండి సంస్కృతి సంప్రదాయాల నుండి వీరు పూర్తిగా వేరైపోతున్నారని, అలా కాకుండా చేరువ కావాలని అన్నారు. ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న అభివృద్ధి విధానాలు ఆదివాసీల మనుగడకు ప్రశ్నార్థకంగా మారాయని విమర్శించారు. ఇవి ఇప్పటికైనా ఏజన్సీలో గిరిజన చట్టాలను పటిష్టంగా అమలుచేసి ఆదివాసీలకు భరోసా కల్పించాలని డిమాండు చేశారు. ఆదివాసీ ప్రాంతాలలో అధికారులు అభివృద్ధికి పూర్తి స్థాయిలో పనిచేయడంలేదని, అందువల్లనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నుండి సాధారణ ప్రజల వరకూ మలేరియాతో సహా వివిధ రకాల రోగాల కారణంగా వందల సంఖ్యలో మరణిస్తున్నారని కలత చెందారు.

నేటి ఆదివాసీ సమాజంలో అంతకంతకూ అంతరించిపోతున్న ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంలో, భావితరాలకు వీటిని అందించడంలో, ముఖ్యంగా యువతకు సరైన మార్గనిర్దేశం చేయడంలో ఇటువంటి ఆదివాసీ సంవాదులు కీలకమైన పాత్రను పోషించగలవని అన్నారు. ఇందుకు తానే ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని చెప్పారు. కనీసం బడి మొహం కూడా ఎప్పుడు చూడని తాను ఒక సేవా సంస్థ ప్రోత్సాహంతో రాత్రి బడిలో చదువుకొని, గ్రామంలో ఒక ఆదివాసీ



నేటి ఆదివాసీ సమాజంలో అంతకంతకూ అంతరించిపోతున్న ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంలో, భావితరాలకు వీటిని అందించడంలో, ముఖ్యంగా యువతకు సరైన మార్గనిర్దేశం చేయడంలో ఇటువంటి ఆదివాసీ సంవాదులు కీలకమైన పాత్రను పోషించగలవని అన్నారు. ఇందుకు తానే ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని చెప్పారు.

ఓర గడ్డిన వంకాయ చెట్టు? (ముక్కుపోగు)

యువజన సంఘం ఏర్పాటు చేసి, క్రమేపి గ్రామ ప్రెసిడెంటు, ఆపై 30 గ్రామాలకు అధ్యక్షుడు, 1999లో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ సంఘాల సమాఖ్య అధ్యక్షుడు, అలా నేడు రాష్ట్ర స్థాయిలో ఒక ఆదివాసీ సామాజిక కార్యకర్తగా/ ప్రజా నాయకుడుగా ఎదిగిన క్రమం, దాని వెనుక ఉన్న ఇలాంటి వేదికల పాత్ర, వాటిని తనకు చేరువ చేయడంలో లయ సంస్థ ముఖ్యంగా పరిచయ్ (యువత మరియు మహిళా సాధికారత) విభాగం పాత్ర, ఇతర సంస్థల సహకారాల గురించి వివరించారు.



ఏజన్సీలోని దళారీ వ్యవస్థ దోపిడీని ఎలాగైనా అడ్డుకోవాలనే ఉద్దేశ్యంతో తాను ఈ సేవా రంగంలోకి వచ్చానని చెప్పారు.ప్రజా సమస్యలపై చేపట్టిన సుదీర్ఘ పోరాటంలో తాను ఎదుర్కొన్న అరెస్టులు, జైలు జీవితం వంటి ఇబ్బందులను ప్రస్తావిస్తూ, నిజమైన ప్రజా సేవకునికి ఇవన్నీ మామూలేనని, గ్రామ అభివృద్ధి కోసం యువత రాజకీయాలకు అతీతంగా ముందుకు రావాలని కోరారు. ప్రజల ఓట్లతో వచ్చే నాయకత్వం అశాశ్వతం, ప్రజల నుండి ఎదిగివచ్చిన నాయకత్వం సుస్థిరం. యువత ఏదో ఒక అంశానికి మాత్రమే పరిమితం కాకుండా సాంస్కృతిక విలువలతో సహా జీవితానికి సంబంధించిన అన్ని అంశాల్లోనూ సమగ్రమైన అవగాహన పెంచుకొన్నప్పుడు మాత్రమే మంచి నాయకులుగా ఎదుగుతారని అన్నారు.

అభివృద్ధి విషయానికి వస్తే, మన రాష్ట్రంలోని 33 ఆదివాసీ తెగలలో ఒక్కొక్క దానికీ ఒక్కో రకమైన ఆచార వ్యవస్థ, విలువలు వున్నాయి. వాటి మనుగడకు అవి చాలా అవసరం. అయితే నేడు వివిధ రాజకీయ పక్షాలు, ప్రభుత్వాలు, సంస్థలు అభివృద్ధి పేరుతో చేపడుతున్న కార్యక్రమాల్లో వీటికి చోటులేకుండా చేసి, బయటివి ఎక్కడివో ఆలోచనలు తెచ్చి ఇక్కడ బలవంతంగా రుద్దుతున్నారు. ఇది కరెక్టు కాదు. ఇక్కడ లభ్యమయ్యే వనరులు, అవకాశాలు, పరిస్థితులను బట్టి ఆయా స్థానికుల అవసరాలు, కోరికలను అనుసరించి ప్రణాళికలు ఉండాలి. అభివృద్ధి అంటే కేవలం డబ్బు, బంగారం, భూములు, ఇతర ఆస్తులేవో కలిగి ఉండడం కాదు. యువత విద్యాపరంగా ముందుంటూ, సామాజిక, ఆర్థిక, రాజకీయ విలువలను, మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకుంటూ ఎదగడమే నిజమైన ఆదివాసీ అభివృద్ధి. అటువంటి విలువలను పెంచే నాయకత్వం నేటి యువతకు అవసరమని కృష్ణారావు చెప్పారు. ఈ సందర్భంగా, ఆదివాసీ అభివృద్ధికి ముఖ్యంగా యువతలో ఒక చక్కటి మార్పు తీసుకువచ్చి, వారిని సామాజిక అభివృద్ధిలో భాగస్వాములను చేయడానికి ఎంతో కాలంగా కృషి చేస్తున్న లయ సంస్థకు, సిబ్బందికి తన కృతజ్ఞతలు తెలియజేశారు.

**అభివృద్ధి అంటే కేవలం డబ్బు, బంగారం, భూములు, ఇతర ఆస్తులేవో కలిగి ఉండడం కాదు. యువత విద్యాపరంగా ముందుంటూ, సామాజిక, ఆర్థిక, రాజకీయ విలువలను, మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకుంటూ ఎదగడమే నిజమైన ఆదివాసీ అభివృద్ధి. అటువంటి విలువలను పెంచే నాయకత్వం నేటి యువతకు అవసరమని కృష్ణారావు చెప్పారు. ఈ సందర్భంగా, ఆదివాసీ అభివృద్ధికి ముఖ్యంగా యువతలో ఒక చక్కటి మార్పు తీసుకువచ్చి, వారిని సామాజిక అభివృద్ధిలో భాగస్వాములను చేయడానికి ఎంతో కాలంగా కృషి చేస్తున్న లయ సంస్థకు, సిబ్బందికి తన కృతజ్ఞతలు తెలియజేశారు.**

విజయనగరం జిల్లాకు చెందిన జయమ్మ తమ ప్రాంతంలో వంశధార ప్రాజెక్టు కాల్వల త్రవ్వకంలో బ్లాస్టింగ్ చేపట్టడం వల్ల ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తాసీల్దారు స్థాయి నుండి కలెక్టరు స్థాయి వరకూ తాము చేసిన వివిధ ప్రయత్నాలను, పడిన కష్టాలను గురించి సభకు వివరించారు. కూర్మారావు తమ సంఘం కృషితో 150 ఎకరాల ప్రభుత్వ భూమి ఆదివాసీలకు దక్కేలా చేయగలిగామని అన్నారు. అలాగే గ్రామసభ తీర్మానాల ద్వారా తమ గ్రామంలోని కొండల్లో చేపట్టిన అక్రమ క్వారీ పనులను అడ్డుకొని, పర్యావరణ విధ్వంసాన్ని ఆపగలిగామని చెప్పారు. అటవీ హక్కుల చట్టం క్రింద విజయనగరం జిల్లాలో ఆరు పంచాయతీలలో 2000 ఎకరాల అటవీ భూమిని ఆదివాసీలకు ఇప్పించడంలో ఆర్.టి.ఐ. చట్టాన్ని సమర్థవంతంగా వినియోగించడం దగ్గర నుండి ధరఖాస్తులు, మెమోరాండంలు, ధర్నాల వరకు తన పోరాటంలో వివిధ



వ్యూహాల గురించి పడాల తమ్మయ్య సభకు వివరించారు. జె. ఇందిర, ఈ ఆదివాసీ సంవాద్‌కు ఎక్కువ మంది క్రొత్త యువత హాజరయ్యారు, ఇది చాలా మంచి విషయం, వీరంతా సీనియర్లు చెప్పే అనుభవాల నుండి విషయాలు నేర్చుకొని బాగా పనిచేయాలని కోరారు. అలాగే బొంజుబాబు, అబ్బాయిరెడ్డి, మంగిరెడ్డి, శేఖర్, గిరిజ, నరసమ్మ, పండమ్మ మొ॥వారు క్రొత్తవారికి తమ అనుభవాలను వివరించారు. తరువాత క్రొత్త కార్యకర్తలు తమ సందేహాలను అభిప్రాయాలను వేదికపై పంచుకొన్నారు.

మీకున్న అధికారాన్ని
మీరు వాడుకోకుండా, అధికారుల
చుట్టూ తిరుగుతున్నారు,
ఇది మానుకోవాలి.
ఒక గ్రామ సభ తీర్మానాన్ని
రద్దుచేసే అధికారం కమీషనర్
(టి.డబ్ల్యూ)కు తప్పా వేరెవరికి
లేదు. అయితే ఆదివాసీలు
ప్రశ్నించడం, హక్కుల భాషను
నేర్చుకోవాలి. ఇవి నేర్చుకోకుండా
హక్కుల సాధన సాధ్యం కాదు.
ఆదివాసీలు తాముగా
అనుకొంటేనే ఆదివాసీ
సాధికారత సాధ్యమౌతుంది.
ఇందుకు కార్యాచరణ
ఒక్కటే మార్గం" అని
త్రినాథరావు అన్నారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన డా॥ పల్లా త్రినాథరావు గారు ఆదివాసీలకు తగిన చైతన్యం లేకపోవడం వల్ల తమ చట్టాలను, హక్కులను సాధించుకోలేక పోతున్నారని చెబుతూ, "ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత పాల్గొనడం సంతోషకరం. మీరు నాయకత్వ లక్షణాల గురించి ఇక్కడ చాలా అద్భుతంగా వ్రాసారు, చర్చించారు. అయితే, 'ఆదివాసీలు తమ అస్థిత్వం, తమ ఉనికిని కోల్పోతున్నారు. వనరులను కోల్పోతున్నారు. ఆదివాసీలు ఐక్యంగా ఉండాలి అంటున్నారు, అంటే ప్రస్తుతం అనైక్యత ఉందనేకదా అర్థం! అది ఎవరిచేతిలో ఉందో అందరికీ తెలుసు. ఆంధ్రాలో కంటే తెలంగాణలో ప్రొపెసర్లకు ఆదివాసీ సమస్యలపై చిత్తశుద్ధి ఎక్కువ. అయితే ఇక్కడ గ్రూపు రాజకీయాలు ఎక్కువ. నిజానికి నాయకులు ఎక్కువైపోయారు. అవగాహన వేరు, చైతన్యం వేరు. 1/70 చట్టం ప్రకారం గిరిజన ప్రాంతంలో భూమి గిరిజనులకే దక్కాలని అందరికీ తెలుసు, కానీ చైతన్యం లేదు. దృక్పథం లేదు.

పని చేసే క్రమంలోనే విషయాలు తెలుస్తాయి తప్పా, అవగాహన పొందడం ద్వారా మాత్రం రావు. ఆదివాసీలు బానిసత్వపు మనస్తత్వం నుండి బయట పడాలి. 5వ షెడ్యూల్డ్ క్రింద ఏజన్సీ ప్రాంతాల్లో అధికారం ఆదివాసీలదే. ఇక్కడ భూమి, నీరు వంటి వనరులతో పాటు పాలన కూడా మీదే. పీసా చట్టం రాజ్యాంగంలో అంతర్భాగంగా వచ్చిన చట్టం. ఈ చట్టం ప్రకారం గ్రామపాలనాధికారం గ్రామ సభలది. గ్రామసభకు సమీక్షాధికారం కూడా వుంది. గ్రామ పరిపాలన విషయంలో పూర్తి అధికారం రాజ్యాంగం ఆదివాసీలకు ఇచ్చింది.

'హమారే గావ్ మే హమారే సర్కార్' (మా ఊళ్ళో మా రాజ్యం) అనేది పీసా నినాదం. నాయకునిగా ఎదగాలంటే నీవు గ్రామసభ నుండి, గ్రామస్థాయి నుండి మొదలుపెట్టాలి. ప్రభుత్వ అధికారులు తమకు అధికారం లేకపోయినా ఉందనే భ్రమను మీకు కల్పిస్తున్నారు. అదే సమయంలో మీకున్న అధికారాన్ని మీరు వాడుకోకుండా, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు, ఇది మానుకోవాలి. ఒక గ్రామ సభ తీర్మానాన్ని రద్దుచేసే అధికారం కమీషనర్ (టి.డబ్ల్యూ)కు తప్పా వేరెవరికి లేదు. అయితే ఆదివాసీలు ప్రశ్నించడం, హక్కుల భాషను నేర్చుకోవాలి. ఇవి నేర్చుకోకుండా హక్కుల సాధన సాధ్యం కాదు. ఆదివాసీలు తాముగా అనుకొంటేనే ఆదివాసీ సాధికారత సాధ్యమౌతుంది. ఇందుకు కార్యాచరణ ఒక్కటే మార్గం" అని త్రినాథరావు అన్నారు.



ఈ క్రమంలో మరికొంతమంది ప్రజా ప్రతినిధులు తమ సందేశాలను ఈ వేదికపై నుండి యువతకు అందించారు. సర్పంచ్ పప్పులు చిట్టెమ్మ గారు ఆదివాసులంతా ఐక్యంగా ఉండి, తమ హక్కులను సాధించుకోవాలని, ఎమ్.పి.పి. అన్నం సత్తిబాబు గారు రాజ్యాంగం కల్పించిన ఆదివాసీ చట్టాలు



**చీ కుక్కా! అంటే ఏమక్కా! అన్నదట**

మనకు ఎకె 47లాంటి బలమైన ఆయుధాలు, వీటిని సక్రమంగా వాడుకొని మనం అభివృద్ధిని సాధించుకోవాలని అన్నారు.

**ఆదివాసీ సంవాద్ ప్రకటన :**

**ఆదివాసీ అభివృద్ధి :** చివరిగా ఆదివాసీ ప్రతినిధులంతా కలసి ఆదివాసీ సమాజ అభివృద్ధి నిర్వచనంపై ఒక ప్రకటన చేసారు. "సొంత సంస్కృతి, సంప్రదాయాలు, విలువలు, కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలకు తగిన ప్రాధాన్యతతో పాటు, స్థానిక వనరులపై పూర్తి హక్కులు, వాటి సద్వినియోగం, స్వయంపాలన, స్త్రీ, పురుష సమానత్వం, సమాన ఉపాధి అవకాశాలు, సాంప్రదాయ సుస్థిర వ్యవసాయ, విద్యా, వైద్య ఆరోగ్య పద్ధతుల అమలు, పరాయీకరణ, నిర్వాసిత, వలసలకు ఏ మాత్రం చోటులేని సమాజ అభివృద్ధే నిజమైన ఆదివాసీ అభివృద్ధి".

**యువత పాత్ర :** ఆదివాసీ సమాజ అభివృద్ధి ఆదివాసీ యువతపాత్రను వేదిక ఇలా తీర్మానించింది.


- ✦ ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయలపై యువత తగు శ్రద్ధ, గౌరవంతో పాటు ఆచరణను పెంపొందించుకోవాలి.
- ✦ సాంప్రదాయ వ్యవసాయ, విద్య, వైద్య పద్ధతుల సంరక్షణ, అభివృద్ధిలో వీరు భాగస్వాములు కావాలి.
- ✦ అభివృద్ధిలో తమ అనుభవాలను, ఆలోచనలను పరస్పరం పంచుకోవాలి.
- ✦ ఆదివాసీ హక్కులు, చట్టాలు, వనరులు, పర్యావరణాల పరిరక్షణ, పర్యవేక్షణలకు యువత బాధ్యత వహించాలి.
- ✦ గ్రామాభివృద్ధి, సామాజిక సేవ, పరిపాలన రంగాలలో కీలక పాత్ర నిర్వహించాలి.
- ✦ గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో నిర్మాణాత్మక భాగస్వామ్యం కలిగివుండాలి.
- ✦ ప్రత్యామ్నాయ అభివృద్ధి విధానాల అమలుకు కృషి చేయాలి. అందుకు తగిన నైపుణ్యాలు, విజ్ఞానం పెంపొందించుకోవాలి.

**ముగింపు :** రెండు రోజులూ ఆదివాసీ సమస్యలపై పదునైన, లోతైన చర్చలు, భవిష్య కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనలతోపాటుగా వివిధ రకాల వనమూలికలు, మందులు, ఆదివాసీ వ్యవసాయ పనిముట్లు, ఇతర వస్తువులు, పంటలు, చిరుధాన్యాలు, ఇతర అటవీ ఫలసాయాలతో వస్తు ప్రదర్శనశాల (ఎగ్జిబిషన్) ఏర్పాటు చేయబడింది. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆయా ప్రాంతాలకు చెందిన ఆదివాసీ యువతీయువకులు ఈ రెండు రోజులు ప్రదర్శించిన రకరకాల నృత్యగీతాలతో సదస్సు ఆదివాసీల పండుగలాగా సంతోషంగా, ఫలప్రదంగా గడిచింది.



**- ఎల్. మల్లిక్**

**"సొంత సంస్కృతి, సంప్రదాయాలు, విలువలు, కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలకు తగిన ప్రాధాన్యతతో పాటు, స్థానిక వనరులపై పూర్తి హక్కులు, వాటి సద్వినియోగం, స్వయంపాలన, స్త్రీ, పురుష సమానత్వం, సమాన ఉపాధి అవకాశాలు, సాంప్రదాయ సుస్థిర వ్యవసాయ, విద్యా, వైద్య ఆరోగ్య పద్ధతుల అమలు, పరాయీకరణ, నిర్వాసిత, వలసలకు ఏ మాత్రం చోటులేని సమాజ అభివృద్ధే నిజమైన ఆదివాసీ అభివృద్ధి".**






## తెలుగు రాష్ట్రాల్లో ఉపాధి హామీ పథకం - సుప్రీమ్‌కోర్ట్ మధ్యంతర ఉత్తర్వుల అమలు తీరు

**మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి గౌరవ సుప్రీంకోర్టు 13 మే 2016న మధ్యంతర ఉత్తర్వుల ద్వారా ఈ క్రింది భాధ్యతలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఉంచింది.**
**1. ఉపాధి హామీ చట్టం కూలీలకు చట్ట ప్రకారం పని కల్పించాలి. ఉపాధి చట్టం నియమాలను తప్పనిసరిగా అమలు చేయాలి.**
**2. ఉపాధి హామీ కూలీలకు సకాలంలో ఉపాధి వేతనాలు చెల్లించాలి.**
**3. వేతనాల చెల్లింపుల్లో జాప్యం జరిగిన సందర్భాల్లో ఆలస్యానికి నష్టపరిహారం చెల్లించాలి.**

గ్రామీణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 86 లక్షల కుటుంబాలకు చెందిన 88 లక్షల మంది, గ్రామీణ తెలంగాణా రాష్ట్రంలో 57 లక్షల కుటుంబాలకు చెందిన సుమారు 66 లక్షల మంది మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలుగా నమోదు చేసుకున్నారు. నమోదు చేసుకున్న ప్రతి కుటుంబానికి పని కోరిన (సంవత్సరానికి 100 రోజులు మించకుండా) 15 రోజుల లోపు పని కల్పించాలి. పని కల్పించలేక పోతే నిరుద్యోగ భృతి చెల్లించాలి. అలాగే పని చేసిన 15 రోజుల లోపు వేతనాలు చెల్లించాలి, లేని పక్షంలో ఆలశ్యపు పరిహారం చెల్లించాలి. కరువుతో సతమతమవుతున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణాతో పాటు మరో 10 రాష్ట్రాలకు సంబంధించిన పౌరులకు నష్టపరిహారం మరియు ఉపశమనం అందేలా ప్రభుత్వాలను ఆదేశించమని సుప్రీం కోర్టును కోరుతూ ఢిల్లీకి చెందిన "స్వరాజ్ అభియాన్" సంస్థ 2015 సంవత్సరంలో ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. వరుసగా 2వ సంవత్సరం కూడా కరువు పరిస్థితులు నెలకొనడం వలన గ్రామీణులకు ఉపాధి కొరవడడం, సామూహిక వలసలు, పౌష్టికాహార లేమి, ఆకలి చావులు, రైతులకు అప్పుల భారం పెరిగిపోయి రైతుల ఆత్మహత్యలు తీవ్రతరం కావడం వంటి అనర్థాలు అనేకం జరుగుతున్నాయని పిటీషనర్లు కోర్టుకు నివేదించారు.

ఈ కేసులో తదుపరి హియరింగ్ డిసెంబర్ 5వ తేదీ 2017న జరగబోతున్న తరుణంలో సుప్రీమ్‌కోర్టు గత సంవత్సరపు మధ్యంతర ఉత్తర్వులు ఏ మేరకు అమలు ఔతున్నాయో ఈ వ్యాసం చర్చిస్తుంది.

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి గౌరవ సుప్రీంకోర్టు 13 మే 2016న మధ్యంతర ఉత్తర్వుల ద్వారా ఈ క్రింది భాధ్యతలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఉంచింది.

1. ఉపాధి హామీ చట్టం కూలీలకు చట్ట ప్రకారం పని కల్పించాలి. ఉపాధి చట్టం నియమాలను తప్పనిసరిగా అమలు చేయాలి.
2. ఉపాధి హామీ కూలీలకు సకాలంలో ఉపాధి వేతనాలు చెల్లించాలి.
3. వేతనాల చెల్లింపుల్లో జాప్యం జరిగిన సందర్భాల్లో ఆలస్యానికి నష్టపరిహారం చెల్లించాలి.

**1. ఉపాది హామీ చట్టం కూలీలకు చట్టప్రకారం పని కల్పించాలి. ఉపాధి చట్టం నియమాలను తప్పనిసరిగా అమలు చేయాలి :** ఉపాధి హామీ పథకం ప్రధానంగా కేంద్ర

ఓ రాజా ఒలపటి రాజా! ఒగరింటకోకు, సగమై రాకు (గంధపు చెక్క)

ప్రభుత్వ నిధులతో నడిచే కార్యక్రమం. రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదిత లేబర్ బడ్జెట్ ప్రతిపాదనలపై కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖ నిర్ణయం తీసుకుని, తుది పని దినాలను ఖరారు చేస్తుంది. ఏ ప్రాతిపదికన లేబర్ బడ్జెట్ ఖరారు చేస్తున్నారన్న విషయంపై స్పష్టత లేదు. ఉదాహరణకు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం 18 కోట్ల పనిదినాలు కోరితే, కేంద్రం కేవలం 8 కోట్ల పనిదినాలు మాత్రమే మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 24 కోట్ల పనిదినాలు కోరితే కేంద్రం కేవలం 16 కోట్ల పని దినాలకు మాత్రమే ఆమోదముద్ర వేసింది. దీని వలన కూలీలకు చట్ట ప్రకారం లభించాల్సిన 100 రోజుల పని లభించదు.

కేటాయించిన పనిదినాలు పూర్తికాగానే పనిదినాలు పొడిగిస్తామని కేంద్రం చెబుతున్నా, అది అమలు కావడంలో జరుగుతున్న జాప్యం, గ్రామ స్థాయిలో కూలీలు పని దినాలు పొందడంలో సమస్యల్ని కలుగజేస్తుంది. ఇది నిజానికి సుప్రీం కోర్టు ఆదేశాలకు విరుద్ధం.


**అసలు లేబర్ బడ్జెట్‌ను పరిమితం చెయ్యడం అనేది ఉపాధి హామీ చట్ట స్ఫూర్తికి విరుద్ధం.**

సుప్రీమ్ కోర్ట్ ఉత్తర్వుల తరువాత పరిస్థితి మెరుగు పడుతుందని ఊహిస్తాం. ఐతే పరిస్థితి మరింత దిగజారడం దిగ్భ్రాంతి కలిగించక మానదు. ఉదాహరణకు 2015–16తో పోల్చితే 2017–18 సం॥లో తెలంగాణా, ఆంధ్ర రాష్ట్రాల్లో లేబర్ బడ్జెట్ తగ్గింది. ఉదాహరణకు భూసేకరణ చట్టం 2013కు సవరణకు తెలంగాణా, ఎ.పి. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంపై తీసుకొస్తున్న ఒత్తిడి, ఉపాధి హామీ కూలీల సమస్యల విషయంలో ఏ మాత్రం తీసుకు రావడం లేదు. రాష్ట్రం తరపున వార్షిక లేబర్ బడ్జెట్టును సాక్షాత్తూ ముఖ్యమంత్రే అధ్యక్షుడుగా వుండే రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ ఖరారు చేస్తుందన్న విషయం మనం మరవకూడదు. ఐతే ఇరువురు చంద్రులూ ఉపాధి హామీ కూలీల కోసం ఢిల్లీలో వారి పలుకుబడిని వాడిన సందర్భం లేదు. ఉపాధి హామీ పథకం గూర్చి మాట్లాడుతూ 50% లోపల ఫలితాలు సాధించడం ఏమంత గొప్ప విషయం కాదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించడాన్ని ఇక్కడ మనం గుర్తు చేసుకోవాలి.

ఏ ప్రాతిపదికన లేబర్ బడ్జెట్ ఖరారు చేస్తున్నారన్న విషయంపై స్పష్టత లేదు. ఉదాహరణకు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం 18 కోట్ల పనిదినాలు కోరితే, కేంద్రం కేవలం 8 కోట్ల పనిదినాలు మాత్రమే మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 24 కోట్ల పనిదినాలు కోరితే కేంద్రం కేవలం 16 కోట్ల పని దినాలకు మాత్రమే ఆమోదముద్ర వేసింది. దీని వలన కూలీలకు చట్ట ప్రకారం లభించాల్సిన 100 రోజుల పని లభించదు.

ఉపాధి హామీ చట్టం ప్రకారం పని కోరిన 15 దినాలలో పని ఇవ్వాలి లేకపోతే నిరుద్యోగ భృతి చెల్లించాలి. ఐతే తెలంగాణా రాష్ట్రంలో 115 కోట్ల విలువైన 3 లక్షలకు పైగా నిరుద్యోగ భృతి క్లెయిములు పెండింగ్‌లో వున్నాయి. ఆంధ్ర రాష్ట్రంలో 109 కోట్ల రూపాయల మేరకు నిరుద్యోగ భృతి క్లెయిములపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోలేదు. ఇది ఉపాధిహామి చట్టాన్ని అపహాస్యం చేయడమే!!

**2) ఉపాధి హామీ వేతనాల చెల్లింపులో జాప్యం :** ఉపాధి హామీ వేతనాల చెల్లింపులో జాప్యం కేవలం ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకే పరిమితం కాకుండా ఇంచుమించు దేశం మొత్తంలోనే ఒక ప్రధాన సమస్యగా ఉంది. వేతనాల చెల్లింపుల్లో జాప్యానికి ప్రధాన కారణాలు రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం నుండి నిధులు పొందడానికి తాము చెయ్యాల్సిన తతంగాలు పూర్తి చెయ్యకపోవడం, రాష్ట్రాలు తాము చెయ్యాల్సిన తతంగం పూర్తి చేసినా కేంద్రం నిధులు విడుదల చెయ్యకపోవడం. ఐతే ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలు తాము పూర్తి చేయాల్సిన అంశాలను వేగంగా పూర్తి చేసి కేంద్రానికి పంపినా ఫలితం ఉండడం లేదు. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 95 శాతం, తెలంగాణా రాష్ట్రంలో 75 శాతం సందర్భాలలో కేవలం 3 రోజుల్లోనే మండలస్థాయిలో కూలీలకు వేతనాలు చెల్లించడానికి అవసరమయ్యే నిధుల బదిలీ ఉత్తర్వులు తయారుఔతున్నాయి. ఇది దేశంలోనే ఒక రికార్డు. ఐతే తెలుగు రాష్ట్రాలు ఇంత వేగంగా స్పందిస్తున్నా కేంద్రం మాత్రం నిధుల విడుదలలో తీవ్ర అలక్ష్యం చూపుతుంది. దీనికి తోడు పైసల విడుదలలో బి.జె.పి.యేతర పాలిత రాష్ట్రాల పట్ల కేంద్రం వివక్షత చూపుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఉదాహరణకి కేరళ రాష్ట్రం కూలీల వేతనాల బిల్లులు 27 రోజుల్లో పంపితే కేంద్రం 86 రోజులకు పైసలు విడుదల చేస్తుంది. అదే ఝార్ఖండ్ రాష్ట్రం 46 రోజుల్లో పంపితే కేంద్రం 13 రోజుల్లోనే పైసలు ఇస్తుంది. ఐతే రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రాన్ని



ఉపాధి హామీ వేతనాల చెల్లింపులో జాప్యం కేవలం ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకే పరిమితం కాకుండా ఇంచుమించు దేశం మొత్తంలోనే ఒక ప్రధాన సమస్యగా ఉంది. వేతనాల చెల్లింపుల్లో జాప్యానికి ప్రధాన కారణాలు రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం నుండి నిధులు పొందడానికి తాము చెయ్యాల్సిన తతంగాలు పూర్తి చెయ్యకపోవడం, రాష్ట్రాలు తాము చెయ్యాల్సిన తతంగం పూర్తి చేసినా కేంద్రం నిధులు విడుదల చెయ్యకపోవడం.

నిందించడంతో ఆగిపోతే సరిపోదు, కూలీల ఎకౌంటులో / పోస్టల్ ఎకౌంటుకు వేతనాలు డిపాజిట్ చేసిన తరువాత నిధులు ఉపాధి కూలీల చేతికి అందడంలో జరుగుతున్న జాప్యం నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవడం లేదు. వేతనాల చెల్లింపుల జాప్యానికి సంబంధించి జిల్లా స్థాయిలో జరుగుతున్న సమీక్షలు దాదాపు మృగ్యం. ప్రభుత్వ పోస్టల్ వెబ్‌సైట్ లెక్కల ప్రకారం తెలంగాణా రాష్ట్రంలో ఉపాధి హామీ కూలీల పైసలు 60,45,84,528/- (03/12/2017 నాటి లెక్కలు) పోస్టల్ శాఖ దగ్గర మూలుగుతున్నాయి. ఉదాహరణకు జోగులాంబ జిల్లా గట్టు మండలంలో (పోస్టల్) ఎకౌంటులో పైసలు పడిన తరువాత కార్మికుల చేతికి అందడానికి 2014-15లో 24 రోజులు, 2015-16 లో 32.4 రోజులు కాగా 2016-17 లో 32.3 రోజులు సమయం పట్టింది.


**3. ఆలస్యపు పరిహారం (నష్ట పరిహారం) చెల్లింపు :** ఉపాధి హామీ చట్టం పేరా 29, షెడ్యూల్ 11 ప్రకారం ఉపాధి హామీ పథకంలో 15 రోజుల లోపు వేతనాలు చెల్లించకపోతే రోజుకు 0.05% చొప్పున ప్రభుత్వం ఆలస్యానికి అదనంగా ఆలస్యపు పరిహారం చెల్లించాలి. దురదృష్టవశాత్తు ఏ.పి., తెలంగాణాలలో ఆలస్యపు పరిహారం చెల్లింపులో 2 ప్రధాన సమస్యలు వున్నాయి. మొదటిది - పారదర్శకత లేకుండా ఆలస్యపు పరిహారం ఏకపక్షంగా ఖరారు చెయ్యడం, రెండవది - చెల్లించాల్సిన ఆలస్యపు పరిహారం సైతం చెల్లించక పోవడం.

ఆంధ్రప్రదేశ్‌లో 2017-18 సం॥నికి 3,56,73,329/- ఆలస్యపు పరిహారం చెల్లించాల్సి ఉండగా కేవలం 55,68,242/- లకు మాత్రమే ఆమోదం లభించింది. అంటే 12.2%. అదే తెలంగాణా రాష్ట్రంలో 1,96,26,160/- చెల్లించాల్సి ఉండగా 40,354/- లను మాత్రమే ఆమోదించారు, అంటే కేవలం 2.1%. ఆంధ్రరాష్ట్రంలో 2016-17 సం॥నకు 12.3 కోట్ల ఆలస్యపు పరిహారానికి ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు. అదే సంవత్సరానికి తెలంగాణా రాష్ట్రంలో 5 కోట్ల ఆలస్యపు పరిహారంలో 7.7% మాత్రమే చెల్లించారు.

తెలంగాణా రాష్ట్రంలో 2014-15 నుండి 2016-17 వరకు సుమారు 15 కోట్లు చెల్లించాల్సివుండగా ఇప్పటివరకూ కేవలం 4 కోట్ల రూపాయిలు మాత్రమే చెల్లించారు. సుప్రీం కోర్టు మధ్యంతర ఉత్తర్వుల తరువాత కూడా పరిస్థితిలో ఏ మార్పు రాకపోవడం గమనార్హం.

**ఇటువంటి స్థితిలో**

- 2017-18 సంవత్సరానికి లేబర్ బడ్జెట్టును కనీసం 18 కోట్ల పని దినాలకు పెంచటం
- పెండింగ్‌లో ఉన్న నిరుద్యోగ భృతి క్లెయిమ్‌లు తక్షణమే పరిష్కరించడం
- జిల్లా కలెక్టర్లు పెండింగ్ వేతనాల చెల్లింపుకు వారాంతపు సమీక్షలు జరపడం
- ఉపాధి హామీ పథకంలో ఆలస్యపు పరిహారం చెల్లింపులు ఎప్పటికప్పుడు చెల్లించడం
- ఆలస్యపు పరిహారం నిర్ణయం పారదర్శకంగా చేపట్టడం.
- వివరాలను తెలంగాణా వెబ్‌సైటులో ప్రదర్శించడం వంటివి జరగాలి.



'ఉపాధిహామీ చట్టం సమాజంలో సాంఘిక సంక్షేమం మరియు సామాజిక న్యాయం నెలకొల్పడం కొరకు రూపొందించబడిన చట్టమని, కాబట్టి దాని అమలుకోసం ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలని సుప్రీంకోర్టు చెప్పిన మాటలు మన ప్రభుత్వాలకు ఇకనైనా శిరోధార్యం కావాలి.


**- బి. చక్రధర్**

సెల్ : 92465 22344

**ప్రభుత్వ పోస్టల్ వెబ్‌సైట్ లెక్కల ప్రకారం తెలంగాణా రాష్ట్రంలో ఉపాధి హామీ కూలీల పైసలు 60,45,84,528/- (03/12/2017 నాటి లెక్కలు) పోస్టల్ శాఖ దగ్గర మూలుగుతున్నాయి. ఉదాహరణకు జోగులాంబ జిల్లా గట్టు మండలంలో (పోస్టల్) ఎకౌంటులో పైసలు పడిన తరువాత కార్మికుల చేతికి అందడానికి 2014-15లో 24 రోజులు, 2015-16 లో 32.4 రోజులు కాగా 2016-17 లో 32.3 రోజులు సమయం పట్టింది.**

**ఆంధ్రప్రదేశ్‌లో 2017-18 సం॥నికి 3,56,73,329/- ఆలస్యపు పరిహారం చెల్లించాల్సి ఉండగా కేవలం 55,68,242/- లకు మాత్రమే ఆమోదం లభించింది. అంటే 12.2%. అదే తెలంగాణా రాష్ట్రంలో 1,96,26,160/- చెల్లించాల్సి ఉండగా 40,354/- లను మాత్రమే ఆమోదించారు, అంటే కేవలం 2.1%.**

**నేను బండెద్దునే అని ముడ్డికి పేడ రాసుకున్నట్లు**



## రాజ్‌మా సాగు సాగేనా?

విశాఖపట్నం జిల్లాలోని 11 మండలాలు 5వ షెడ్యూల్ ప్రాంతం / లేదా ఏజెన్సీ ప్రాంతంగా గుర్తించబడింది. ఈ 11 మండలాలు తూర్పు కనుమల (పర్వతాల)పై వున్నాయి. ఇక్కడ భౌగోళిక, శీతోష్ణస్థితి ప్రత్యేకతల వలన కొన్ని రకాలైన పంటలు ఇక్కడ పండుతాయి. ఉదాహరణకు "రాజ్‌మా" అనే పప్పు (ఇందులో రెండు రకాలు అవి ఎరుపులు, తెలుపులు పిప్పళ్లు అనే వేరును కూడా ఇక్కడ పండిస్తారు. దీనిని ఆయుర్వేద వైద్యంలో వాడుతారని అంటారు. పసుపు, కాఫీ, మిరియాలు కూడా ఇక్కడ పండుతాయి. ఇక్కడి పసుపు, కాఫీ చాలా నాణ్యమైనవిగా గుర్తింపు పొందాయి.

తూర్పు కనుమల కొండల్లో పండే ఈ పంటలు జిల్లాలోని దిగువ మైదాన ప్రాంతాలలో కన్పించవు. నీటి సదుపాయం అనగా కొండ గెడ్డలు, ఊటలు వున్న చోట్ల వరి పండిస్తారు. కాని వరి ప్రధాన పంట కాదు. సామలు, కొర్రలు, జొన్నలు (ఇప్పుడు బాగా తగ్గిపోతున్నాయి.) చోళ్లు ప్రధాన ఆహార (మెట్ట) పంటలు. ముందు ప్రస్తావించిన రాజ్‌మా, పిప్పళ్లు, పసుపు, కాఫీ ప్రధానంగా అమ్మడానికే పండిస్తారు. ఇవి వాణిజ్య పంటలుగా చెప్పవచ్చును. డిసెంబరు నెల పంట కోతకు వచ్చే సమయం. నేను ఈ నెల (డిసెంబరు) తేది 12, 13 లలో జి. మాడుగుల మండలం సోలభం పంచాయతీలోని మాడుగుల ఆవాసగ్రామం, 'అంబల మామిడి' వెళ్లాము. ఆ గ్రామంలో రైతులతో జరిపిన సంభాషణల్లోకి వెళ్ళే ముందు విశాఖ ఆదివాసీ ప్రాంతంలోని వ్యవసాయం గూర్చి మరికొన్ని సంగతులు తెలుసుకుందాం.

"మండలంలోని విశాఖ ఆదివాసీ ప్రాంతం తూర్పు కనుమ పర్వతాలపై వుందని ముందు ప్రస్తావించుకున్నాం. పాడేరు మండలంలోని పాడేరు రెవెన్యూ డివిజన్ కేంద్రంగా వుంది. పాడేరు ఐ.టి.డి.ఎ. ప్రచురించిన సమాచారం ప్రకారం 11 శాతం (అనగా 100 ఎకరాలకు 11 ఎకరాలు) మాత్రమే రెవెన్యూ భూమిగా వుంది. మిగిలినదంతా వివిధ రకాలైన అటవీభూమిగా వుంది. అటవీ హక్కుల చట్టం వచ్చేంతవరకూ, ఈ అటవీ భూములు సాగు చేస్తున్న ఆదివాసీలందరూ చట్టం దృష్టిలో 'ఆక్రమణదారుల' క్రిందే లెక్క. చట్టం అమలులోకి వచ్చిన తరువాత కూడా పరిస్థితిలో పెద్దగా మార్పు లేదు. కనుక ఆదివాసీల వ్యవసాయానికి బ్యాంకు నుండి ఋణ సౌకర్యం లభించే అవకాశం లేదు. కాని వ్యవసాయానికి ఎంతో కొంత పెట్టుబడి కావాలి. ప్రభుత్వ బ్యాంకులు ఇవ్వనప్పుడు "అప్పు" ఎవరిస్తారు? కనుక ఆదివాసీ రైతులందరూ వ్యవసాయ పెట్టుబడికి వడ్డీ వ్యాపారస్తుల మీద ఆధారపడక తప్పదు.

**అటవీ హక్కుల చట్టం వచ్చేంతవరకూ, ఈ అటవీ భూములు సాగు చేస్తున్న ఆదివాసీలందరూ చట్టం దృష్టిలో 'ఆక్రమణదారుల' క్రిందే లెక్క. చట్టం అమలులోకి వచ్చిన తరువాత కూడా పరిస్థితిలో పెద్దగా మార్పు లేదు. కనుక ఆదివాసీల వ్యవసాయానికి బ్యాంకు నుండి ఋణ సౌకర్యం లభించే అవకాశం లేదు. కాని వ్యవసాయానికి ఎంతో కొంత పెట్టుబడి కావాలి. ప్రభుత్వ బ్యాంకులు ఇవ్వనప్పుడు "అప్పు" ఎవరిస్తారు? కనుక ఆదివాసీ రైతులందరూ వ్యవసాయ పెట్టుబడికి వడ్డీ వ్యాపారస్తుల మీద ఆధారపడక తప్పదు.**

మీరు సాధారణంగా చూసే వడ్డీ వ్యాపారులు అసలు+వడ్డీ కోసం మీకు అప్పు ఇస్తారు. కాని ఇక్కడ అప్పు ఇచ్చేది కేవలం వడ్డీ కోసం కాదు, వ్యాపారం కోసం. అందుకే వారిని 'షావుకార్లు' అంటారు. శివుడ్ని అర్థ నారీశ్వరుడు అంటారు కదా. అలా వీళ్లు వడ్డీ వ్యాపారీ మరియు షావుకారు. అసలు – వడ్డీలను, నగదు రూపంలో గాకుండా ఆదివాసీ పండించిన 'దినుసు' రూపంలో తీసుకుంటారు. ఇక్కడే వుంది అసలు సిసలు దోపిడి.

మీరు సాధారణంగా చూసే వడ్డీ వ్యాపారులు అసలు+వడ్డీ కోసం మీకు అప్పు ఇస్తారు. కాని ఇక్కడ అప్పు ఇచ్చేది కేవలం వడ్డీ కోసం కాదు, వ్యాపారం కోసం. అందుకే వారిని 'షావుకార్లు' అంటారు. శివుడ్ని అర్థ నారీశ్వరుడు అంటారు కదా. అలా వీళ్లు వడ్డీ వ్యాపారీ మరియు షావుకారు. అసలు – వడ్డీలను, నగదు రూపంలో గాకుండా ఆదివాసీ పండించిన 'దినుసు' రూపంలో తీసుకుంటారు. ఇక్కడే వుంది అసలు సిసలు దోపిడి.

ఇప్పుడు మనం 'రాజ్‌మా' (ఎరుపులు, తెలుపులు) గూర్చి మాట్లాడుకుందాం. రాజ్‌మాను కిడ్నీ బీన్స్ అని కూడా అంటారు. ఇది విశాఖజిల్లా కొండ ప్రాంతాలలో మాత్రమే పండుతుందని చెప్పాను. ఏరు, ఎద్దు తిరగని కొండవాలు భూములలో ఆదివాసీలు తమచేతి కష్టంతో భూమిని తువ్వి విత్తనాలు చల్లుతారు. అదునుకు వర్షాలు పడితే మొక్క నాటితే అవి పొలమంతట విస్తరిస్తాయి. ఇది ఐదు నెలల పంట. పోషక విలువలు గల పప్పు దినుసు 'రాజ్‌మా'. దీనిని విశాఖ ఏజెన్సీలో ఆదివాసీలు పండిస్తున్నా, అదే జిల్లా మైదానవాసులు మాత్రం తినరు. ఆ మాటకొస్తే దక్షిణ భారతంలోనే దానిని వాడడం లేదు. జాతీయ రహదారి ప్రక్కన కన్పించే 'దాబా' లలోనూ, విశాఖపట్నం, హైదరాబాదు వంటి నగరాలలోని ఖరీదైన హోటల్స్‌లో 'రాజ్‌మా' కర్రి లభిస్తుంది. ఒక ప్లేట్ రాజ్‌మా కర్రి (సుమారుగా 100 గ్రాములు) 150 నుండి 200 రూ॥లు వుంటుంది.

దీని ప్రధాన వినియోగం ఉత్తర భారతం. రొట్టె, చపాతీలలో ఈ రాజ్‌మాను ఇష్టంగా తింటారు. విశాఖ ఆదివాసీలు పండిస్తున్న రాజ్‌మా స్థానిక షావుకారుల నుండి ఢిల్లీ బడా షావుకార్లవద్దకు చేరుతుంది. అక్కడ నుండి రిటైల్ మార్కెట్ ద్వారా వినియోగదార్ల వద్దకు వెళుతుంది. ఆదివాసీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర ఇవ్వాలనే మంచి లక్ష్యంతో ఏర్పాటు చేసిన "గిరిజన సహకార సంస్థ" (జి.సి.సి.) రాజ్‌మాను అర కిలో ప్యాకెట్ ద్వారా రిటైల్‌గా విక్రయిస్తుంది గానీ, 11 మండలాలలో ఆదివాసీలు పండించే రాజ్‌మా మొత్తాన్ని కొనుగోలు చేయగలిగే స్థితిలో జి.సి.సి. లేదు. ఆ విషయం గిరిజనేతర షావుకార్లకు బాగా తెలుసు.

ఆదివాసీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర ఇవ్వాలనే మంచి లక్ష్యంతో ఏర్పాటు చేసిన "గిరిజన సహకార సంస్థ" (జి.సి.సి.) రాజ్‌మాను అర కిలో ప్యాకెట్ ద్వారా రిటైల్‌గా విక్రయిస్తుంది గానీ, 11 మండలాలలో ఆదివాసీలు పండించే రాజ్‌మా మొత్తాన్ని కొనుగోలు చేయగలిగే స్థితిలో జి.సి.సి. లేదు. ఆ విషయం గిరిజనేతర షావుకార్లకు బాగా తెలుసు.

విశాఖజిల్లా రాజ్‌మా మార్కెట్‌పై ఏ సామాజిక అధ్యయనకారులు లేదా యూనివర్శిటీలు పరిశోధన చేసినట్లు లేరు. మేము గత మూడు సంవత్సరాలుగా "రాజ్‌మా" చుట్టూ వున్న మార్కెట్ దాని 'లింకు'లను తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం. పరిశీలనలో మాకు అర్థమయ్యింది ఏమిటంటే, ఢిల్లీ షావుకారుకు, స్థానిక బడా షావుకారులకు దిగువన మరికొన్ని దొంతరులు ఉన్నాయి. ఆదివాసీల రైతులతో ప్రత్యక్షంగా వ్యవహారం చేస్తున్న 'రాజ్‌మా' దినుసును కొనే మొదటి శ్రేణి షావుకారులు, బడా షావుకార్ల నుండి నూటికి మూడు రూపాయల వడ్డీతో పెట్టుబడి తెచ్చి వ్యాపారం చేస్తారు. వీరు ఆదివాసీ రైతులకు జూన్–జూలై నెలలో వారి అవసరం, సాగు విస్తీర్ణాన్ని బట్టి అప్పు ఇస్తారు. ఎనిమిదినెలల కాలానికి (జూన్–డిసెంబరు) 1000 రూ॥లకు 500 రూ॥లు వడ్డీ. జూన్‌తో మొదలుపెట్టి ఆదివాసీ ఏ నెలలో అప్పు తీసుకున్నా, డిసెంబరులో వడ్డీ 500 రూ॥లు చెల్లించవలసినదే. అసలు–వడ్డీలను 'రాజ్‌మా' రూపంలో చెల్లించాలి.

ఇలా చిన్న చితక షావుకార్లు నుండి తుని, నర్సీపట్నాల్లోని బడా షావుకార్లు రాజ్‌మాను సేకరిస్తారు. వీరు ఢిల్లీ మార్కెట్‌కు పంపిస్తారు. రాజ్‌మాను పండించే ఆదివాసీ రైతులకు ఆ పంటకు 'అధికారికంగా' నిర్ణయమైన రేటు ఎంత వుందో తెలుసుకునే అవకాశం లేదు. పంట చేతికి వచ్చే సమయం సమీపించగానే



షావుకార్ల లాబీ ఒక రేటును ప్రకటిస్తుంది. ఈ సంవత్సరం (2017) డిసెంబరు మొదటివారంలో వారు కొంటామన్న రేటు కేజీ 45రూ॥లు. గత సంవత్సరం కంటే 5 రూ॥లు తక్కువ. అధికారిక మార్కెట్ రేటు కంటే తక్కువకు కొనుగోలు చేసినా గిరిజనేతర షావుకార్లను అడిగేవారు లేరు. మొత్తం మార్కెట్ పై గిరిజనేతర షావుకార్ల పట్టు చాలా బలంగా వుంటుంది. ఏజెన్సీలో ప్రభుత్వశాఖల అధికారులు, ఆదివాసీ ప్రజాప్రతినిధిలు, మీడియా ప్రతినిధులు వారి ప్రయోజనాలకు కాపాలాకాస్తుంటారు. రాజ్‌మా కొనుగోలులో గిరిజనేతర షావుకార్ల దోపిడీ రూపాలు ఎలా వుంటాయో చూసి, తదుపరి అంబలమామిడి రైతుల వద్దకు పోదాం. దీనితోబాటు దోపిడిదార్లలో వస్తున్న మార్పులు (కొత్త వర్గాలను) గూర్చి కూడా తెలుసుకుందాం.


అధికారిక మార్కెట్ రేటు కంటే తక్కువకు కొనుగోలు చేసినా గిరిజనేతర షావుకార్లను అడిగేవారు లేరు. మొత్తం మార్కెట్ పై గిరిజనేతర షావుకార్ల పట్టు చాలా బలంగా వుంటుంది. ఏజెన్సీలో ప్రభుత్వశాఖల అధికారులు, ఆదివాసీ ప్రజాప్రతినిధిలు, మీడియా ప్రతినిధులు వారి ప్రయోజనాలకు కాపాలాకాస్తుంటారు.


1. వెయ్యి (1000) రూపాయలకు 500 రూ॥లు వడ్డీ అనీ అది రాజ్‌మా ద్వారానే తీర్చాలనని ముందు ప్రస్తావించుకున్నాం. ఆవిధంగా 'వడ్డీ' అనే రూపంలో ఆదివాసీల శ్రమ లాగేస్తారు.
2. ఒక కేజికి కొనుగోలు రేటును వారే నిర్ణయిస్తారు. కనుక 'రేటు' మారొక దోపిడీ రూపం
3. గిరిజనేత షావుకార్లు 'కుంచం' అనే ఒక కొలత సాధనం (డొక్కు) తెస్తారు. దానితో కొలిస్తే 5 కేజీల లెక్క అని చెపుతారు. అంటే 5 కేజీల రాజ్‌మా x రూ॥ 45 = 225 రూ॥లు ఒక కుంచం. కాని ఆదివాసీ రైతుల అనుభవం ప్రకారం అది తక్కువలో తక్కువ ఆరు (6) కేజీలు పప్పు వుంటుంది. కొలత కొలిచే పద్ధతిలో దోపిడీ వుంటుంది. తద్వారా మరో (1/2) కేజి పప్పు లాగేస్తారు. అంటే 6 కేజీల రాజ్‌మా x 45= 270 రూ॥లు (నేను 1/2 కేజి రాజ్‌మా ఇందులో కలపలేదు). ఆదివాసీ రైతులు ఆదమరుపుగా వుంటే కుంచాల లెక్కను మార్చేస్తారు. ఈ విధంగా కొలతలో దోపిడీ. కొందరు షావుకార్లు 'స్ప్రింగ్' కాటా తెస్తారు. అది మరింత ప్రమాదం అని చెప్పారు, అంబలమామిడి ఆదివాసీ రైతులు.
4. ఒక కేజీ 45 రూ॥లు అని చెప్పినా, ఆ 45 రూ॥లు పూర్తిగా ఇవ్వరు. రవాణా ఖర్చుల పేరుతో కేజికి 2 లేక 3 రూ॥లు తగ్గిస్తారు.
5. ఒక షావుకారు నుండి అప్పు తీసుకున్నాక (అది ఎంత తక్కువైనా) మొత్తం రాజ్‌మాను అతనికే అమ్మాలి. ఉదాహరణకు 2000 రూ॥లు అప్పు తీసుకుంటే 1000రూ॥లు వడ్డీతో 3000 రూ॥లు రాజ్‌మా (67 కేజీలు) కొలిచి ఇచ్చాక, మిగిలిన రాజ్‌మాను కూడా అతనికే అమ్మాలి. ఆ మిగిలిన రాజ్‌మాకు చెల్లించవలసిన నగదు మొత్తాన్ని సాధారణంగా చెల్లించరు. కొంత బకాయి పెట్టి, అది ఇవ్వడానికి తిప్పుతుంటారు. దానికి వడ్డీ వుండదు.

ఇలా (ఒక్క వ్యవహారంలో) ఐదు రూపాయలలో ఆదివాసీ రైతులను గిరిజనేతర షావుకార్లు దోపిడీ చేస్తుంటారు. తూనికల, కొలతల చట్టం 'కుంచం' వంటి కొలతల సాధనాల్ని ఎప్పుడో నిషేధించింది. ఇక ఆదివాసీలతో గిరిజనేతరులు వడ్డీ వ్యాపారం చేయడాన్ని 'ఏజెన్సీ ప్రాంతాల వడ్డీ వ్యాపార నియంత్రణ చట్టం' నిషేధించింది. ఎవరైనా అట్టి వ్యాపారం చెయ్యాలంటే జిల్లా కలెక్టరు నుండి అనుమతి పొందాలి. ఏ అనుమతి లేకుండా కోట్లాది రూపాయల వ్యాపారం ఇక్కడ జరుగుతూ వుంటుంది.




ఇలా (ఒక్క వ్యవహారంలో) ఐదు రూపాయలలో ఆదివాసీ రైతులను గిరిజనేతర షావుకార్లు దోపిడీ చేస్తుంటారు. తూనికల, కొలతల చట్టం 'కుంచం' వంటి కొలతల సాధనాల్ని ఎప్పుడో నిషేధించింది. ఇక ఆదివాసీలతో గిరిజనేతరులు వడ్డీ వ్యాపారం చేయదాన్ని 'ఏజెన్సీ ప్రాంతాల వడ్డీ వ్యాపార నియంత్రణ చట్టం' నిషేధించింది. ఎవరైనా అట్టి వ్యాపారం చెయ్యాలంటే జిల్లా కలెక్టరు నుండి అనుమతి పొందాలి. ఏ అనుమతి లేకుండా కోట్లాది రూపాయల వ్యాపారం ఇక్కడ జరుగుతూ వుంటుంది.

ఈ వడ్డీ వ్యాపారం, వ్యాపారాల్లోకి గత పదేళ్ల (10)లో కొత్త వర్గాలు వచ్చి చేరుతున్నాయి. వారే ఆదివాసీ షావుకార్లు. విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లలను అందిపుచ్చుకొని మధ్యతరగతిగా మారుతున్న కొన్ని తెగల ప్రతినిధులు ఈ వ్యాపారంలోకి దిగుతున్నారు. వారు క్షేత్రస్థాయికి వచ్చి గిరిజనేతర షావుకార్ల స్థానాన్ని నెమ్మదిగా ఆక్రమిస్తున్నారు. ఇది కొత్త దోపిడీ వర్గం.

ఇక రాజ్‌మాతో దాన్ని పండించే రైతులకు కొన్ని సమస్యలు వున్నాయి. అన్ని వాణిజ్య పంటలు లాగా 'రాజ్‌మా'ను కూడా అమ్ముకొని తీరవలసిందే. ఎందుకంటే అది నిలవ వుండదు. పంట నూర్చిన రెండు నెలల్లో అమ్ముకోకపోతే పురుగు పట్టే ప్రమాదం వుంది. 'రాజ్‌మా'ను పండించిన రైతులు కూడా దాన్ని తినరు. మొదటి నుండి ఈ పంట ఇక్కడ లేదు. 'కాఫీ' లాగే 'రాజ్‌మా'ను 'దిగువ' వారే పరిచయం చేసారని కొందరు ఆదివాసీ రైతు పెద్దలు చెప్పారు. కొత్తలో ఇప్పుడు చూస్తున్న రాజ్‌మా కంటే అది మూడింతలు పెద్దది వుండేదని, ఇప్పుడు ఆ విత్తనాలు దొరకటం లేదని చెప్పారు. (మేము ప్రయత్నం చేస్తున్నాం) రాజ్‌మాను పండించిన తరువాత తమ వద్ద వుంచుకోలేమని, విధిగా అమ్మవలసిందేనని గిరిజనేతర షావుకార్లకు బాగా తెలుసు. ఆదివాసీ రైతులకు సాగు పద్ధతులలో సహాయపడేందుకు మన మహా ఘనత వహించిన వ్యవసాయ విశ్వ విద్యాలయాలు చేసింది ఏమి లేదు.

అంబలమామిడి గ్రామానికి నేటికీ రహదారి లేదు. రహదారి ఉన్న గ్రామం వనబరంగిపాడు నుండి నడుచుకుంటూ పోవాలి. ఇక్కడ 'మటియా' అనే పివిటిజి తెగకు చెందిన ఆదివాసీలు జీవిస్తున్నారు. డిశెంబరు 13వ తేది ఉదయం ఇక్కడ రైతులతో సమావేశం నిర్వహించాము. అప్పటికే షావుకార్లు ఒకసారి గ్రామం వచ్చి వెళ్ళారు. వారు కేజి 45 రూ॥లకు కొంటామని చెప్పారు. ఇక్కడ నాలుగు కుటుంబాలకు ఈ యేడాది రాజ్‌మా బాగా పండింది. మిగిలిన వారికి తక్కువగా పండింది. ఆదివాసీ రైతులు ఏర్పాటు చేసుకున్న 'గిరి సహకార సంఘం' 50 రూ॥లు చొప్పున కొంటుందని, ఎలక్ట్రానిక్ కాటా (త్రాసు)పై తూకం వేస్తామని సంఘం తరపున సీదరి శ్రీను వారికి వివరించాడు. రైతులు కోపరేటివ్‌కు ఇచ్చే రాజ్‌మాకు సగం నగదు ముందు చెల్లించి, మిగిలిన నగదు 15 రోజుల గడువులో చెల్లిస్తామని, దానికి రశీదు కూడా ఇస్తామని శ్రీను వివరించాడు.

అయితే రాజ్‌మాను శుభ్రంచేసి (రాళ్లు, పుచ్చులు, తుక్కులు తీసివేసి) ఇవ్వాలని సీదరి శ్రీను కోరాడు. తమకు వరుసగా పంట పనులు వున్నాయని రైతులు చెప్పారు. సకాలంలో వాటిని తీసుకోకపోతే చేతికి వచ్చిన పంట పోతుందని అన్నారు. కనుక షావుకార్లకు ఎలా ఇస్తున్నామో (శుభ్రం చేయకుండా) అలాగే ఇస్తామని (కేజి 45 రూ॥లు) వారు తమ అభిప్రాయంగా తెల్పారు. సహకార సంఘం అవసరం గూర్చి, ఈ గిరిజన, గిరిజనేతర షావుకార్ల దోపిడి పద్ధతులను గూర్చి సీదరి శ్రీను సోదాహరణంగా వివరించడంతో సభ ముగిసింది.




**– పి.ఎస్. అజయ్ కుమార్**


**రాజ్‌మాను పండించిన తరువాత తమ వద్ద వుంచుకోలేమని, విధిగా అమ్మవలసిందేనని గిరిజనేతర షావుకార్లకు బాగా తెలుసు. ఆదివాసీ రైతులకు సాగు పద్ధతులలో సహాయపడేందుకు మన మహా ఘనత వహించిన వ్యవసాయ విశ్వ విద్యాలయాలు చేసింది ఏమి లేదు.**

**ఆదివాసీ రైతులు ఏర్పాటు చేసుకున్న 'గిరి సహకార సంఘం' 50 రూ॥లు చొప్పున కొంటుందని, ఎలక్ట్రానిక్ కాటా (త్రాసు)పై తూకం వేస్తామని సంఘం తరపున సీదరి శ్రీను వారికి వివరించాడు. రైతులు కోపరేటివ్‌కు ఇచ్చే రాజ్‌మాకు సగం నగదు ముందు చెల్లించి, మిగిలిన నగదు 15 రోజుల గడువులో చెల్లిస్తామని, దానికి రశీదు కూడా ఇస్తామని శ్రీను వివరించాడు.**


నొప్పులెత్తుకొన్నప్పుడే మంత్రసానికి దెప్ప సందు




## వాల్టా అమలులో మాత్రం ఉల్టా

తెలుగు రాష్ట్రాల్లో 70 శాతం రైతుల ఆత్మహత్యలకు ముఖ్య కారణం బోర్లు విఫలం కావటమే. రెండు లేక మూడు బోర్లు వేస్తే కనీసం లక్ష రూపాయలు ఖర్చవుతుంది. అంత అప్పు అంటే అది ఇక తీరని అప్పు అనే అర్ధం. అదే ఆత్మహత్యలకు మూలం.

పద్నాలుగేళ్ల క్రితం ప్రకాశం జిల్లా గిద్దలూరు ప్రాంతంలో బోర్లు వేస్తున్న రైతుల గురించి అధ్యయనం చేసినప్పుడు 90% పైగా రైతులు తమ భూమిలో బోర్లు వేయటానికి మూఢనమ్మకాలనే (టెంకాయ తిప్పటం, పుల్లలు పట్టుకు తిరగటం) విశ్వసిస్తున్నారని తెలిసింది. ఏళ్లు గడిచాయి గానీ నేటికీ రెండు తెలుగు రాష్ట్రలలో బోర్లు వేస్తున్న రైతులు అవే మూఢనమ్మకాలను కొనసాగిస్తున్నారు. కృష్ణా జిల్లా ముసునూరు మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన జనుబోయిన నాగరాజు ఒకే రోజు మూడు బోర్లు వేస్తే విఫలమై ఆత్మహత్య చేసుకున్నాడు. కర్నూల్ జిల్లా తుగ్గలి మండలం రాతన గ్రామానికి చెందిన బోయరాముడికి ఉన్నది ఎకరా భూమే కానీ 4 బోర్లు వేయించాడు అన్నీ విఫలమైనాయి. రెండు రోజుల తర్వాత ఆత్మహత్య చేసుకున్నాడు. వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన వెంకటమ్మ నీటికోసం 27 బోర్లకు ప్రయత్నించి విఫలమై ఆత్మహత్య చేసుకుంది. ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాలు వేరు కావచ్చు కానీ 70% రైతుల ఆత్మ హత్యలకు ప్రధాన కారణం మాత్రం బోర్లు విఫలం కావటమే.

**తెలుగు రాష్ట్రాల్లో 70 శాతం రైతుల ఆత్మహత్యలకు ముఖ్య కారణం బోర్లు విఫలం కావటమే. రెండు లేక మూడు బోర్లు వేస్తే కనీసం లక్ష రూపాయలు ఖర్చవుతుంది. అంత అప్పు అంటే అది ఇక తీరని అప్పు అనే అర్ధం. అదే ఆత్మహత్యలకు మూలం. పద్నాలుగేళ్ల క్రితం ప్రకాశం జిల్లా గిద్దలూరు ప్రాంతంలో బోర్లు వేస్తున్న రైతుల గురించి అధ్యయనం చేసినప్పుడు 90% పైగా రైతులు తమ భూమిలో బోర్లు వేయటానికి మూఢనమ్మకాలనే (టెంకాయ తిప్పటం, పుల్లలు పట్టుకు తిరగటం) విశ్వసిస్తున్నారని తెలిసింది.**

ప్రతి రైతుకు ఆశ సహజం, కానీ ఇక్కడ మనం రైతుల ఆశను విభిన్న రకాలుగా చూడాలి. మరింత మెరుగైన జీవనం, పిల్లల చదువులు, పెళ్లిళ్లు, భవిష్యత్తు ప్రణాళికను దృష్టిలో ఉంచుకొని బోర్లకు ప్రయత్నించే వారు కొంతమంది అయితే, తన భూమి ప్రక్కన రైతు బోరు వేస్తే కొద్దో గొప్పో నీళ్ళు పడి సఫలమై కొంత పండించుకుంటూ ఉంటే ఆ రైతునే ఆదర్శంగా తీసుకుని చాలామంది అప్పో, సప్పో చేసి బోరు వేయటానికి పూనుకొనేవారు కొంతమంది, ఇక పంట పెరుగుతున్న దశలో వర్షాలు లేక పంట ఎండిపోతుంటే తప్పనిసరి పరిస్థితులలో బోరుకు ప్రయత్నించేవారు మరి కొందరు రైతులు. ఏది ఏమైనా బోరు వేయటం అత్యంత ఖర్చుతో కూడిన వ్యవహారం, ఆత్మహత్య చేసుకున్న రైతుల్లో ఎక్కువమంది మూడు అంతకుమించి ఎక్కువ బోర్లు వేసి విఫలమై ఆత్మహత్యలకు దిగిన వారే. మూడు బోర్లు ఫెయిల్ అయితే తక్కువలో తక్కువ లక్ష రూపాయలు ఖర్చు వస్తుంది. ఒక సన్న, చిన్నకారురైతుకు లక్ష రూపాయల అప్పు అంటే అది ఇక తీరని అప్పు అనే అర్ధం. ఒక వేళ


బోరులో కొద్ది నీళ్ళు పడినా, మోటార్ బిగించాక, కరెంటు కనెక్షన్ తీసుకున్నాక కొన్ని రోజులకు బోరు ఎండిపోతే అప్పుడు మరింత బాధ, అప్పు రెండింతలవుతుంది.

రైతులు తమ స్వంత డబ్బును వేలు, లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టారంటే అది బోర్లకోసమే. కాని ఈ బోర్ల వ్యవహారం చూడటానికి, దాని అనుమతులు, నియంత్రణ, పర్యవేక్షణ చూడటానికి, మనకొక చట్టం (వాల్టా చట్టం) ఉందన్న విషయం చాలామంది రైతులకు అవగాహన లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 19-4-2002 అంటే నేటికి 15 ఏళ్ల క్రితం ఈ వాల్టా (వాటర్, ల్యాండ్ అండ్ ట్రీ ఆక్ట్) వచ్చింది. ఈ చట్టం ప్రకారం ఏ రైతుబోరు వేయాలన్నా స్థానిక రెవెన్యూశాఖ వారి అనుమతి తీసుకోవాలి. అప్పుడు వారు ఆ ప్రాంతంలో భూగర్భ జలాలు ఏ స్థాయిలో ఉన్నాయో, బోరు వేసుకోవటానికి అనుకూలంగా ఉందో లేదో పరిశీలంచమని భూగర్భజల శాఖ వారికి పంపుతారు. వారు చూసి అనుమతిస్తే బోరు వేసుకోవచ్చు. కానీ వేలసంఖ్యలో బోర్లు వేయించే మన రైతులు అందులో ఒక్క శాతం కూడా రెవెన్యూశాఖ అనుమతి తీసుకోరని స్వయంగా తహసీల్దారులే చెప్తున్నారు.

ఇక్కడ మనం ఒక విషయం పరిశీలించాలి. భూగర్భ జల శాఖ వారి లెక్కల ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అతి తక్కువగా బోర్లు ఉన్న ప్రాంతం ఉత్తరాంధ్ర. జాతీయనేర పరిశోధన విభాగం వారి లెక్కల ప్రకారం అతి తక్కువగా రైతు అత్మహత్యలున్న ప్రాంతం కూడా ఉత్తరాంధ్రే. ఈ ఒక్క విషయం చాలు రైతు ఆత్మహత్యలకు బోరు బావులకు ఎంత అవినాభావ సంబంధం ఉందో చెప్పటానికి. ప్రతి రైతుకు సాగునీరు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నప్పటికీ రైతులు కూడా నీరే వ్యవసాయానికి సర్వస్వం అనే భావన విడనాడాలి. మెట్ట ప్రాంతంలో కూడా సుస్థిర వ్యవసాయం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు జహీరాబాద్ ప్రాంత మహిళలు. తెలంగాణాలో మిగిలిన ప్రాంతాలతో పోలిస్తే అత్యంత తక్కువ రైతు ఆత్మహత్యలున్న ప్రాంతం కూడా అదే.

ఇక భూగర్భ జలాలు నిలువ ఉండటానికి ప్రధాన కారకమైన ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయటానికి ఇప్పుడున్న చట్టాలు ఏమాత్రం సరిపోవటం లేదు. 2015లో పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో ఇసుక మాఫియాను అడ్డుకున్న ఒక తహసిల్దార్ పట్ల స్థానిక ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు, ఇటీవల చిత్తూరులో ఇసుక లారీ ఢీ కొట్టి సామాన్యులు మరణించిన సంఘటన ఇసుక మాఫియా వ్యవహరిస్తున్న తీరుకు కొన్ని ఉదాహరణలు మాత్రమే.

ప్రభుత్వాలు నీరు-మీరు, మిషన్ కాకతీయ, హరిత హారం లాంటి కార్యక్రమాలకు కల్పిస్తున్న ప్రచారంలో కొంతవరకైనా, "వాల్టా" చట్టానికి కల్పిస్తే అప్పుడు రైతులు కూడా తమ ప్రాంతంలో భూగర్భ జలాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుసుకొని బోర్లకు ప్రయత్నిస్తారు. ఇప్పటికే రైతులు అవగాహన లేకో, అప్పుల బాధతోనో కోట్లాది రూపాయల స్వంతడబ్బును బోర్లపై ధారపోశారు. ఇక ప్రభుత్వాలు రైతులను వారి అదృష్టానికి వదిలేయకుండా చట్టానికి పదునుపెట్టి అమలుచేసి రైతు ఆత్మహత్య నివారణలో ఒక ముందడుగు వేస్తాయని ఆశిద్దాం.



**బి. కొండల్ రెడ్డి**


రైతు స్వరాజ్యవేదిక ప్రతినిధి, మొబైల్ : 99488 97734

(సాక్షి తెలుగు దినపత్రిక సౌజన్యంతో)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 19-4-2002 అంటే నేటికి 15 ఏళ్ల క్రితం ఈ వాల్టా (వాటర్, ల్యాండ్ అండ్ ట్రీ ఆక్ట్) వచ్చింది. ఈ చట్టం ప్రకారం ఏ రైతుబోరు వేయాలన్నా స్థానిక రెవెన్యూశాఖ వారి అనుమతి తీసుకోవాలి. అప్పుడు వారు ఆ ప్రాంతంలో భూగర్భ జలాలు ఏ స్థాయిలో ఉన్నాయో, బోరు వేసుకోవటానికి అనుకూలంగా ఉందో లేదో పరిశీలంచమని భూగర్భజల శాఖ వారికి పంపుతారు. వారు చూసి అనుమతిస్తే బోరు వేసుకోవచ్చు.

ప్రభుత్వాలు నీరు-మీరు, మిషన్ కాకతీయ, హరిత హారం లాంటి కార్యక్రమాలకు కల్పిస్తున్న ప్రచారంలో కొంతవరకైనా, "వాల్టా" చట్టానికి కల్పిస్తే అప్పుడు రైతులు కూడా తమ ప్రాంతంలో భూగర్భ జలాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుసుకొని బోర్లకు ప్రయత్నిస్తారు. ఇప్పటికే రైతులు అవగాహన లేకో, అప్పుల బాధతోనో కోట్లాది రూపాయల స్వంతడబ్బును బోర్లపై ధారపోశారు.

**గండి చెరువులో గుండు తేనె? (వెన్నముద్ద)**




# సమాచార హక్కు చట్టంపై సర్వే

అక్టోబర్ 12, 2017 నాటికి అమల్లోకి వచ్చి 12 ఏళ్ళు పూర్తైన నేపథ్యంలో సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) తీరుతెన్నులు, అధికార యంత్రాంగం స్పందన, సహకారం, దరఖాస్తుదారుల మనోగతంపై దేశంలోనే తొలిసారిగా 'ఆర్టీఐ సర్వే - 2017' పేరుతో ఆంధ్రప్రదేశ్‌లో ఆన్‌లైన్ సర్వే 10రోజుల పాటు జరిగింది. ప్రత్యేకంగా రూపొందించిన యాప్, సోషల్ మీడియా, వాటప్స్, ఈ మెయిల్ ద్వారా సమాలోచన, పబ్లిక్ ఫోరం సంస్థలు సర్వే నిర్వహించాయి. సర్వేలో రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల నుండి 1249 మంది సర్వేలో పాల్గొనగా అందులో 124 మంది మహిళలు, 1125 మంది పురుషులు. ఆర్టీఐ చట్టంలోని ప్రధానంగా 7 సెక్షన్లకు సంబంధించి 25 ప్రశ్నలకు సర్వే ద్వారా సమాచారాన్ని కోరడమైంది. ఆర్టీఐ చట్టం 13వ ఏట అడుగిడుతున్న సందర్భంగా విశాఖపట్నం హ్యాపీ ఫంక్షన్ హాలులో జరిగిన సమావేశంలో ప్రాథమిక సర్వే నివేదికను రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఇ.ఏ.ఎస్. శర్మ, సమాలోచన కన్వీనర్ బి. చక్రధర్, పబ్లిక్ ఫోరం రాష్ట్ర కో-ఆర్డినేటర్ కాండ్రేగుల వెంకటరమణ విడుదల చేసారు. సర్వేలో వెల్లడైన అంశాలు.

- రాష్ట్రంలో ఆర్టీఐ చట్టం అమలు పట్ల 60 శాతం మంది అసంతృప్తిగా ఉన్నారు. అంటే ఆర్టీఐ జ్యోతి కొడిగొట్టిపోతుందని చెప్పాలి.
- ప్రతి ప్రభుత్వ శాఖ స్వచ్చందంగా వెల్లడించాల్సిన విధులు, బాధ్యతలు, సేవలు, నిర్వహించు కార్యక్రమాల సమాచారం తెలియజేయు ఆర్టీఐ సెక్షన్ 4 రాష్ట్రంలో అమలు కావడం లేదని 85 శాతం మంది అభిప్రాయం వ్యక్తం చేసారు. ఇది అత్యంత దయనీయం. పారదర్శకత, జవాబుదారీతనాలకు నిలయంగా ఉండాల్సిన ప్రభుత్వ శాఖలే ఈ విధంగా వ్యవహరించడం విచారకరం. ఈ సెక్షన్ పక్కాగా అమలైతే 76 శాతం (ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం - 2013 పరిశోధన) దరఖాస్తులు తగ్గుముఖం పడతాయి. ఎందుకంటే మొత్తం సమాచారమంతా సెక్షన్ 4లోనే ఉంటుంది.
- చట్టాన్ని ఉపయోగించు క్రమంలో 65 శాతం మంది దరఖాస్తుదారులకు తీవ్ర ఒత్తిళ్ళు, బెదిరింపులు వస్తున్నాయి.
- చట్టాన్ని అమలు చేయడంలో సాంఘిక సంక్షేమ శాఖ, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖలు ముందంజలో ఉండగా అమలు చేయని శాఖల్లో పోలీస్, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు మొదటి స్థానంలో ఉన్నాయి.

**ప్రతి ప్రభుత్వ శాఖ స్వచ్చందంగా వెల్లడించాల్సిన విధులు, బాధ్యతలు, సేవలు, నిర్వహించు కార్యక్రమాల సమాచారం తెలియజేయు ఆర్టీఐ సెక్షన్ 4 రాష్ట్రంలో అమలు కావడం లేదని 85 శాతం మంది అభిప్రాయం వ్యక్తం చేసారు. ఇది అత్యంత దయనీయం. పారదర్శకత, జవాబుదారీతనాలకు నిలయంగా ఉండాల్సిన ప్రభుత్వ శాఖలే ఈ విధంగా వ్యవహరించడం విచారకరం. ఈ సెక్షన్ పక్కాగా అమలైతే 76 శాతం దరఖాస్తులు తగ్గుముఖం పడతాయి.**

ప్రభుత్వ నిబంధన ప్రకారం పీఐవో ఇచ్చు సమాచారంతో పాటు మొదటి అప్పీలు అధికారి వివరాలు ఇవ్వాలి, కానీ కనీసం ఒక్క శాతం కూడా తెలియజేయడం లేదు. దీనివల్ల మొదటి అప్పీలు ఎవరికి పంపాలో తెలియక దరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

ఆర్టీఐ అమలుకు ప్రధాన అంగమైన స్వచ్ఛంద సమాచార వెల్లడికి సంబంధించిన సెక్షన్ 4(1) (బి)ను ప్రతి ఆరు నెలలకొక పర్యాయమైనా తేదితో సైతం తాజా పరచాలి. ఆడిట్ నిర్వహించాలి. రాజకీయాలకు అతీతంగా సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి కమీషనర్లను నియమించాలి.

- అవినీతి, అక్రమాలు నిరోధానికి, ప్రభుత్వ కార్యాలయాల్లో జవాబుదారీతనం పెంపునకు ఆర్టీఐ చట్టం దోహదపడుతుందని 90 శాతం మంది వెల్లడించారు.
- ఆర్టీఐ చట్టం పురుడు పోసుకొని 12 ఏళ్ళైనా అధికార యంత్రాంగానికి చట్టంపై పూర్తి స్థాయిలో అవగాహన లేదు.
- 60 శాతం సందర్భాల్లో సమచారాన్ని దరఖాస్తుదారులు పొందగలుగుతున్నారు.
- సమాచారం పొందడానికి 30 రోజులు నిర్ధేశిత గడువు కాగా 60 శాతం మందికి గడువులోగా అందడం లేదు.
- అధికార యంత్రాంగానికి ఆర్టీఐ చట్టంపై అవగాహనలేమి, నిర్లక్ష్యం కారణంగా దరఖాస్తుదారులు సమాచారం కొరకు ఎక్కువ రోజులు నిరీక్షించవలసి వస్తుంది.
- ప్రభుత్వ నిబంధన ప్రకారం పీఐవో ఇచ్చు సమాచారంతో పాటు మొదటి అప్పీలు అధికారి వివరాలు ఇవ్వాలి, కానీ కనీసం ఒక్క శాతం కూడా తెలియజేయడం లేదు. దీనివల్ల మొదటి అప్పీలు ఎవరికి పంపాలో తెలియక దరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.
- దరఖాస్తుదారులకు పిలవకుండానే మొదటి అప్పీలు విచారణ జరుగుతుందని 70 శాతం మంది అభిప్రాయం వ్యక్తం చేసారు. దీనివల్ల పిఐవో అభిప్రాయాన్నే మొదటి అప్పీలు అధికారి ఖరారు చేస్తుండడంతో దరఖాస్తుదారులకు అన్యాయం జరుగుతుంది.
- ప్రభుత్వ నిబంధన ప్రకారం మొదటి అప్పీలు అధికారి ఇచ్చు సమాచారంతో పాటు రెండవ అప్పీలు అధికారి వివరాలు ఇవ్వాలి, కానీ 82.6 శాతం తెలియజేయడం లేదు. దీనివల్ల సమాచారం కోసం ఎవరిని ఆశ్రయించాలో తెలియక చాలా మంది అక్కడితో ఆగిపోతున్నారు.
- ఆర్టీఐ చట్టం అర్జీలు, అప్పీళ్ళు విచారణలో తీవ్ర జాప్యం జరుగుతుంది. సకాలంలో స్పందించాల్సిన అధికార యంత్రాంగంలో కదలిక లేకపోవడం వల్ల ప్రజలు నష్టపోతున్నారు.


**సూచనలు**

- రాష్ట్రంలో ఆర్టీఐకి జవసత్వాలు పెంచడానికి ఏపీ ప్రభుత్వంపై శాంతియుతంగా ఉద్యమించాలి.
- ప్రభుత్వ వెబ్‌సైట్‌లు తెలుగు, ఇంగ్లీషులలో ఉండాలి.
- ఆర్టీఐ అమలుకు ప్రధాన అంగమైన స్వచ్ఛంద సమాచార వెల్లడికి సంబంధించిన సెక్షన్ 4(1) (బి)ను ప్రతి ఆరు నెలలకొక పర్యాయమైనా తేదితో సైతం తాజా పరచాలి. ఆడిట్ నిర్వహించాలి.
- రాజకీయాలకు అతీతంగా సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి కమీషనర్లను నియమించాలి.
- ఆన్‌లైన్ దరఖాస్తుల విధానాన్ని ప్రవేశపెట్టాలి.



**– ఆర్టీఐ సర్వే ఫోరమ్**

**పట్టుచీర ఎరువు ఇచ్చి, పీట పట్టుకు తిరిగినట్లు**



# ‘పెసా’ చట్టం అమలుకు మార్గదర్శకాలు

**విషయం :** ‘పెసా’ చట్టం 1998 మరియు నియమాలు 2011 అమలు కొరకు ఏ.పి. షెడ్యూల్డ్ ప్రాంతాల స్థానిక పాలనలో గ్రామసభ మరియు ఇతర పంచాయతీ రాజ్ సంస్థలను ప్రధాన పాలనా స్రవంతిలోకి తీసుకురావడానికి డా॥ పల్లా త్రినాధరలివు, ఎస్.పి.ఏం.ఓ. (LTR&PESA Act) వారిచే రూపొందించబడిన కార్యాచరణ మార్గదర్శక సూత్రాలను (COTW-11025/3/2017-A SEC-COTW, తేది 21/06/2017) సంబంధిత శాఖాధిపతులంతా తమ కార్యనిర్వాహక వర్గానికి జారీ చేయవలసిందిగా కోరుట జరిగింది. ఈ మార్గదర్శక సూత్రాలను ***‘మన్నెంలో’ పాఠకుల కొరకు ప్రస్తుత సంచిక నుండి వరుసగా ప్రచురించడం జరుగుతుంది.***

భారత పార్లమెంటుచే 1996లో ఆ చట్టం (యాక్ట్ 4 ఆఫ్ 96, తేది. 24 డిశెంబరు, 1996) జారీ చేయబడడం గిరిజన వ్యవహారాల చరిత్రలోనే ఒక మైలురాయి. ముఖ్యంగా దేశంలోని ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో స్థానిక స్వయం–పరిపాలన కొరకు గ్రామ సభకు స్వయం–ప్రతిపత్తిని కల్పించడం నిజంగా గొప్ప విషయం. కేంద్ర చట్ట ఆదేశాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ప్రాంతాలలో స్వయం పరిపాలనకు వీలుగా ప్రత్యేక సదుపాయాలతో 1998లో రాష్ట్ర చట్టాన్ని (యాక్ట్ 7 ఆఫ్ 1998, తేదీ 16 జనవరి, 1998) తీసుకువచ్చింది. రాష్ట్ర పెసా చట్టం కింద జి.ఒ.ఎస్. నం. 66, తేదీ 24 మార్చి, 2011న ప్రకటించబడిన పెసా నియమాలు అదే సంవత్సరం (2011) అమలులోకి వచ్చాయి.

గ్రామసభ (జి.ఎస్.), అభివృద్ధి కార్యక్రమాలన్నిటికీ ఒక కేంద్ర బిందువు. పెసా చట్టం మరియు నియమాలు 2011 క్రింద దీనికి నిర్ధిష్ట అధికారాలు మరియు విధులు అప్పగించబడ్డాయి. వీటిలో గ్రామ (కమ్యూనిటీ) వనరులు మరియు చిన్నతరహా నీటివనరుల నిర్వహణ, చిన్నతరహా అటవీ ఉత్పత్తులపై యజమాన్యంతో సహా ఎన్నో ఉన్నాయి. సామాజిక, ఆర్థిక అభివృద్ధి ప్రణాళికలు మరియు కార్యక్రమాలను ఆమోదించే అధికారం మరియు వివిధ రకాల పేదరిక నిర్మూలనా కార్యక్రమాల క్రింద లబ్దిదారుల గుర్తింపు మరియు ఎంపిక బాధ్యతలు సహితం గ్రామ సభకే ఉన్నాయి. అంతేకాకుండా పెసా చట్టం సామాజిక తనిఖీలో భాగంగా కార్యనిర్వాహక సంస్థలు (ఇంప్లిమెంటింగ్ ఏజన్సీలు) చేసే ఖర్చులకు గ్రామ సభల నుండి నిధుల వినియోగ ధృవీకరణ పత్రమును పొందడాన్ని తప్పనిసరి చేసింది. తమ సంప్రదాయబద్ద వివాద పరిష్కార పద్ధతులు, ఆచార సాంప్రదాయాలను పరిరక్షించుకొనే మరియు నియంత్రించుకొనే హక్కు, వడ్డీ వ్యాపారం, స్థానిక సామాజిక సంస్థలు మరియు

**గ్రామసభ (జి.ఎస్.), అభివృద్ధి కార్యక్రమాలన్నిటికీ ఒక కేంద్ర బిందువు. పెసా చట్టం మరియు నియమాలు 2011 క్రింద దీనికి నిర్ధిష్ట అధికారాలు మరియు విధులు అప్పగించబడ్డాయి. వీటిలో గ్రామ (కమ్యూనిటీ) వనరులు మరియు చిన్నతరహా నీటివనరుల నిర్వహణ, చిన్నతరహా అటవీ ఉత్పత్తులపై యజమాన్యంతో సహా ఎన్నో ఉన్నాయి. సామాజిక, ఆర్థిక అభివృద్ధి ప్రణాళికలు మరియు కార్యక్రమాలను ఆమోదించే అధికారం మరియు వివిధ రకాల పేదరిక నిర్మూలనా కార్యక్రమాల క్రింద లబ్దిదారుల గుర్తింపు మరియు ఎంపిక బాధ్యతలు సహితం గ్రామ సభకే ఉన్నాయి.**

కార్యనిర్వాహకులపై నియంత్రణ మరియు మత్తుపదార్థాల వాడకంపై నిషేధం, గిరిజనుల భూమి అన్యాక్రాంతం కాకుండా చూడడం, అన్యాక్రాంతమైన భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడం మొదలైన కొన్ని న్యాయపరమైన మరియు నియంత్రణాధికారాలు సహితం గ్రామ సభకు అప్పగించబడ్డాయి.

ప్రభుత్వం 2013లో షెడ్యూల్డ్ ప్రాంతాలలో గ్రామ సభల ఏర్పాటుకు గ్రామాల జాబితాను ప్రకటించడం (RC.NO. 511/2011/TRI/PR) ద్వారా పెసా చట్టం మరియు దాని నియమాల పరిధిలో ఒక స్వయం-పాలనా విభాగంగా గ్రామ సభను బలోపేతం చేయడానికి ప్రయత్నించింది.

అయితే, పెసా చట్టం క్రింద ఏర్పడ్డ రాజ్యాంగబద్ధమైన గ్రామ సభ యొక్క పాత్రను ప్రాథమిక భాగస్వాములకు సరిగా తెలియజెప్పడంలో స్థానిక పాలనా యంత్రాంగంలోని శాఖలు పూర్తిగా నిర్లక్ష్యం వహించాయి. ఇదే విషయాన్ని ఏ.పి. మానవ వనరుల అభివృద్ధి సంస్థ (హెచ్.ఆర్.డి.ఐ.) సహితం తూర్పు, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం మరియు విజయనగరం జిల్లాల్లోని ఐ.టి.డి.ఏ. ప్రాంతాలలోని గిరిజన సంక్షేమ శాఖ సహకారంతో పెసా చట్టంపై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసిన సందర్భంగా పేర్కొంది.

**పెసా చట్టం క్రింద ఏర్పడ్డ రాజ్యాంగబద్ధమైన గ్రామ సభ యొక్క పాత్రను ప్రాథమిక భాగస్వాములకు సరిగా తెలియజెప్పడంలో స్థానిక పాలనా యంత్రాంగంలోని శాఖలు పూర్తిగా నిర్లక్ష్యం వహించాయి. ఇదే విషయాన్ని ఏ.పి. మానవ వనరుల అభివృద్ధి సంస్థ (హెచ్.ఆర్.డి.ఐ.) సహితం తూర్పు, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం మరియు విజయనగరం జిల్లాల్లోని ఐ.టి.డి.ఏ. ప్రాంతాలలోని గిరిజన సంక్షేమ శాఖ సహకారంతో పెసా చట్టంపై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసిన సందర్భంగా పేర్కొంది.**

ఈ నేపథ్యంలో డా॥ పల్లా త్రినాధరావు గారిచే అందించబడిన ముసాయిదా మార్గదర్శక సూత్రాలపై చర్చించడానికి ఏప్రిల్ 19, 2017న విజయవాడలో గిరిజన సంక్షేమశాఖ ప్రత్యేక కమీషనర్ అధ్యక్షతన అందుబాటులో ఉన్న సంబంధిత శాఖల అధికారులందరితో ఒక సమావేశం జరిగింది. ఆ తరువాత సవరించబడిన ముసాయిదా కార్యాచరణ మార్గదర్శకాలపై మరోసారి చర్చించడానికి ఒకరోజు సంప్రదింపుల కార్యక్రమం మే 8, 2017న హైదరాబాదులో సిప్స్ (సి.ఐ.పి.ఎస్.) కార్యాలయంలో జరిగింది.

అయితే ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ప్రాంతాలలోని స్థానిక పరిపాలనలో గ్రామసభ మరియు ఇతర పంచాయితీ రాజ్ సంస్థలను ప్రధాన స్రవంతిలోనికి తీసుకురావడం కోసం పెసా చట్టం 1998 మరియు దాని నియమాలు (2011) సమర్థవంతమైన అమలుకు ఉద్దేశించబడిన ఈ కార్యాచరణ సూత్రాలను పైన ఉదహరించిన చర్చలన్నిటిలోనూ అంగీకరించడం జరిగింది. ఆ మార్గదర్శకాల వివరాలు :

## గ్రామ సభ

| వరుస సంఖ్య | మార్గదర్శక సూత్రాలు | సంబంధిత చట్ట నియమాలు | సూచనలు ఆశిస్తున్న సంబంధిత శాఖలు |
|---|---|---|---|
| 1. | ప్రభుత్వ కార్యక్రమాలు/పథకాలు, వాటి సమాచారం అందించాలి :<br>❖ గ్రామ సభ (జి.ఎస్.) కార్యదర్శికి సహాయం చేయడం, అతనితో కలసిమెలసి పని చేయడం గ్రామ పంచాయతీ (జి.పి.) కార్యదర్శి బాధ్యత /విధి కావాలి.<br>❖ గ్రామసభ మరియు గ్రామపంచాయతీల మధ్య ఒక దృఢమైన సజీవ సంబంధం సదా నెలకొని ఉండేందుకు ప్రభుత్వ విధానాలు, నియమాలు. కార్యక్రమాలు, | పెసా నియమం(4) (Xiii) జి.ఒ. ఎమ్.ఎస్. నం.66 తేదీ 24-3-2011 | ప్రధాన కార్యదర్శులు లేక కమీషనర్లు / డైరెక్టర్స్ ఆఫ్ పి.ఆర్. & ఆర్.డి. మత్స్యశాఖ (ఫిషరీస్), వ్యవసాయం, పశు సంవర్ధక శాఖ, ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమం, మహిళా మరియు శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమం, బి.సి /ఎస్.సి. సంక్షేమం, చీఫ్ ఇంజనీరు, నీటి పారుదల శాఖలు |

**గరుకు గరుకుల బండి, ఘనమైన బండి? (అనాస పండు)**

| | | | |
|---|---|---|---|
| | ప్రణాళికలు, ప్రాజెక్టులు మొదలైన వాటికి సంబందించిన సమాచారాన్ని గ్రామ పంచాయితీ స్థాయిలోని పంచాయతీ కార్యదర్శి ఎప్పటికప్పుడు గ్రామ సభ కార్యదర్శికి అందిస్తుండాలి.<br>❖ ఒక పంచాయితీ కార్యదర్శి నిర్వహించే ఇదే విధమైన పాత్రను గ్రామ స్థాయి లేక జి.పి. స్థాయిలో తమకంటూ ఒక ప్రత్యేక యంత్రాంగం (క్షేత్రస్థాయి సిబ్బంది) లేని శాఖల విషయంలో లేక క్షేత్రస్థాయి సిబ్బంది కలిగివున్న శాఖలు సిబ్బంది అదే పాత్రను నిర్వహించాలి.<br>❖ గ్రామ లేక జి.పి. స్థాయి కార్యనిర్వాహక యంత్రాంగం లేక యంత్రంగాలన్నీ గ్రామసభ (జి.ఎస్) కార్యదర్శికి కావలసిన సమాచారం ఇచ్చిన తరువాత అతడు / ఆమె నుండి అది అందినట్లుగా రసీదును పొందాలి.<br>❖ స్థానిక పరిపాలనలో జి.ఎస్.ను ప్రధాన స్రవంతిలోకి తీసుకు రావడం కోసం జి.పి. మరియు గ్రామ సభల మధ్య, పరస్పర సంబంధాలను ఏర్పరచేందుకు పైన ప్రస్తావించిన సూచనలు లేక తగు సూచనలు ఇంకేమైనా పంచాయితీ కార్యదర్శులకు మరియు సంబంధిత శాఖల కార్యనిర్వాహక యంత్రాంగాలకు జారీ చేయడం అవసరం. | | |
| 2. | **గ్రామ స్థాయి వ్యవసాయ ఉత్పత్తి ప్రణాళికలను సిద్ధం చేసి సమర్పించాలి :**<br>❖ గ్రామ వ్యవసాయ ప్రణాళికలను సిద్ధంచేసి, వాటిపై చర్చ మరియు అనుమతుల కోసం గ్రామ సభ ముందుంచాలి.<br>❖ భూమి కోత నివారణ, సేంద్రీయ ఎరువులు, పురుగు మందులు, భూమి అభివృద్ధి మరియు ఇతర సుస్థిర వ్యవసాయ అభివృద్ధి విధానాలు, ప్రోత్సహించాల్సిన వివిధ రకాల పంటలు, బీడు భూములను సాగులోకి తేవడం మొదలైన అంశాలపై గ్రామ సభ తీసుకొన్న నిర్ణయాలను ఆయా శాఖల కార్యనిర్వాహకులు తప్పక అమలు పరచాలి.<br>❖ మండల వ్యవసాయ అధికారి, గ్రామ లేక పంచాయతీ స్థాయి వ్యవసాయ విస్తరణాధికారి / క్షేత్ర స్థాయి సహాయకుల (ఫీల్డ్ అసిస్టెంట్) కు తదనుగుణంగా ఆదేశాలు ఇవ్వాలి. | **పెసా నియమం(4) (xi) (a)** | **ప్రధాన కార్యదర్శి లేక వ్యవసాయం మరియు సహకార శాఖ కమీషనర్** |
| 3. | **ఉరుమ్మడి భూముల (కామన్ ల్యాండ్స్) వివరాలను తెలియపరచుట :**<br>❖ పంచాయతీ విస్తరణాధికారి లేక పంచాయతీ కార్యదర్శి లేక గ్రామ రెవిన్యూ అధికారి పోరంబోకు భూములు, పశ్చిక బీళ్ళు, చెరువులు, గ్రామ కంఠం, శ్మశాన వాటికలు, పంటలు, సాగు భూములు, నూర్పిడి కల్లాలు, సంప్రదాయ | **పెసా నియమం (4) (b)** | **ప్రధాన కార్యదర్శి లేక పి.ఆర్. & ఆర్.డి - మరియు సి.సి.ఎల్.ఎ. శాఖ కమీషనర్** |

| | | | |
|---|---|---|---|
| | సంబంధ ప్రదేశాలు మొదలైన ఊరుమ్మడి భూములు లేక గ్రామ భూముల వివరాలను గ్రామ సభకు అందించాలి.<br>❖ తద్వారా గ్రామ (కమ్యూనిటీ) ఉమ్మడి ప్రయోజనాల కోసం వీటి వినియోగంపై చర్చించి, ప్రణాళికలు రూపొందించడానికి వీలు పడుతుంది.<br>❖ గ్రామ ఉమ్మడి ఆస్తులు, వాటి ప్రస్తుత వినియోగము, వినియోగంలో మార్పులు, మొదలైన వివరాలతో గ్రామ ఆస్తుల పుస్తకం (విలేజ్ అసెట్స్ రిజిష్టర్)ను రూపొందించుటలో పంచాయితీ కార్యదర్శి మరియు గ్రామ రెవిన్యూ అధికారి జి.ఎస్.కు తప్పక సహకరించాలి.<br>❖ గ్రామసభ గ్రామ ఉమ్మడి భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు కచ్చితమైన చర్యలు తీసుకోవాలి.<br>❖ పంచాయతీ కార్యదర్శి, వి.ఆర్.ఒ. లకు అందుకు తగిన ఆదేశాలు జారీ చేయాలి. | | |
| 4. | **స్థిరాస్తుల యజమాన్యంలో మార్పుల వివరాలను సభ ముందుంచడం :**<br>❖ గ్రామ రెవిన్యూ అధికారి సహాయంతో పంచాయతీ కార్యదర్శి ఇళ్ళు, భూములు, మరియు ఇతర స్థిర ఆస్తుల యజమాన్య హక్కులలో జరిగిన బదిలీల గురించి, ఆ బదిలీలకు కారణాలు, బదిలీ జరిగిన పద్ధతులు, ఎవరెవరి మధ్య, సర్వే నంబర్లు, విస్తీర్ణం మరియు ధర / అమ్మకపు మొత్తం లేక తనఖా విలువ మొదలైన వివరాలతో సహా అన్నీ గ్రామ సభ ముందుంచాలి. వీటి ఆధారంగా ఆ బదిలీలు చట్టబద్ధమైనవేనా? కాదా? అని గ్రామ సభ నిర్ణయించగలుగు తుంది. ఆ ప్రకారం అవసరమైన తదుపరి చర్యలు తీసుకొంటుంది.<br>❖ ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ప్రాంత భూమి బదిలీ క్రమ బద్ధీకరణ 1 ఆఫ్ 59 మరియు నియమాలు 1969 ప్రకారం గిరిజన పక్షాల మధ్య ఒక స్థిరాస్థికి సంబంధించి బదలాయింపుల విషయంలో రిజిస్ట్రేషన్లకు అనుమతిని ఇచ్చే ముందు ప్రభుత్వ ఏజంటు / జిల్లా కలెక్టర్ గ్రామ సభను సంప్రదించి, ఒక తీర్మానం రూపంలో అంగీకారాన్ని పొందడం అవసరం.<br>❖ ఇందుకు జిల్లా కలెక్టరు, తహశిల్దార్, ఎం.పి.డి.ఓ.లు, పంచాయతీ కార్యదర్శులు మరియు వి.ఆర్.ఒ. లకు తగిన ఆదేశాలను జారీ చేయవలెను. | **పెసా నియమం (4) (xi) (c)** | **ప్రధాన కార్యదర్శి లేక పి.ఆర్. & ఆర్.డి - మరియు సి.సి.ఎల్.ఎ. శాఖ కమీషనర్** |

**పాములతో మెలగవచ్చు గాని, స్వాములతో మెలగరాదు**

| | | | |
|---|---|---|---|
| 5. | **జి.పి. / ఇతర శాఖలచే ఆమోదింపబడిన బడ్జెట్ అంచనాలు, ఆడిట్ నివేదికలు మొదలైన వాటి నకలును గ్రామ సభ ముందుంచాలి :**<br>✤ గత సంవత్సర బడ్జెట్ కేటాయింపు, వ్యయాలు, అమలుపరచిన పథకాలు మొదలగు వివరాలు మరియు పరిస్థితిని మరింత మెరుగుపరచడానికి ప్రస్తుత అవసరాలు ఏమిటి? వంటి అంశాలపై చర్చకోసం ఆమోదింపబడిన బడ్జెట్టుల నకలును గ్రామ సభ ముందుంచాలి.<br>✤ పంచాయతీ కార్యదర్శులు లేక పంచాయతీల ఇ.ఒ.ఆర్.డి. లేక ఎం.పి.డి.ఓ. లు విడుదలైన నిధులు, వాటి ఖర్చు, అందుకు పాటించిన పద్ధతులు మరియు అను సరించిన ప్రక్రియలు మరియు పూర్తి చేసిన పథకాలు / సమకూరిన ప్రయోజనాలు మొదలైన అంశాలన్నీ సవివరంగా గ్రామ సభకు సమర్పించి, తరువాత శాఖాపరమైన తనిఖీ (ఆడిట్) మరింకేమైనా ఉన్నప్పటికీ కూడా ముందుగా గ్రామ సభ నుండి వినియోగ ధృవీకరణ పత్రాల (UCS) ను పొందడం తప్పనిసరి.<br>✤ గ్రామంలో జరిగిన పనులు లేక అమలు జరిపిన పథకాల విషయంలో గ్రామ సభ నుండి వినియోగ ధృవీకరణ (యు.సి) పత్రాలను పొందడానికి అవసరమైన నమూనాలను సంబంధిత శాఖలే రూపొందించాలి.<br>✤ మరిన్ని సూచనలను ఎం.పి.డి.ఓ. /ఇ.ఒ., పంచాయతీ సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శులకు ఆయా శాఖాధిపతులు జారీ చేయవచ్చును. | పెసా నియమం (4) (xv) (d) & (e) | ప్రధాన కార్యదర్శి లేక పి.ఆర్. & ఆర్.డి - కమీషనర్ మరియు గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ |
| 6. | **జి.పి.కి బకాయిల చెల్లింపు, ఎగవేతదారుల జాబితాను సమర్పించాలి :**<br>✤ పంచాయతీ ఇ.ఒ., పంచాయతీ కార్యదర్శి బకాయిల ఎగవేతదారుల మొత్తం జాబితాను గ్రామసభ ముందుంచాలి. తద్వారా ఆయా బకాయిదారుల బాకీ వసూలుకు గ్రామసభ బాధ్యత తీసుకోవడానికి వీలు అవుతుంది.<br>✤ ఇందుకు సంబంధించిన ఎం.పి.డి.ఓ. మరియు పంచాయతీ ఇ.ఒ., పంచాయతీ కార్యదర్శులకు సంబంధిత సూచనలను, అవసరమైతే అదనపు ఆదేశాలను కూడా జారీ చేయాలి. | పెసా నియమం (4) (xi) (f) | ప్రధాన కార్యదర్శి లేక పి.ఆర్. & ఆర్.డి కమీషనర్ |
| 7. | **చౌక ధరల దుకాణం (డి.ఆర్.డిపో) పనితీరు :**<br>✤ పెసా నియమాలు 2011 క్రింద చౌకధరల దుకాణం/ డి.ఆర్. డిపో పనితీరుపై సమీక్షాధికారం గ్రామసభకు అప్పగించబడింది.<br>✤ చౌక ధరల దుకాణం డీలర్ లేక సేల్స్‌మ్యాన్ లేక డి.ఆర్. డిపో క్రెడిట్ కమ్ పర్చేజ్ అసిస్టెంట్స్ గ్రామ సభ | పెసా నియమం (4) (xi) (g) | ఎం.డి., పౌర సరఫరాల శాఖ మరియు ఎం.డి., జి.సి.సి. |

| | | | |
|---|---|---|---|
| | సమావేశాల్లో తప్పక పాల్గొని, రేషన్ కార్డులను కలిగివున్న కుటుంబాలు, దుకాణం అందుకొన్న రేషన్ సరుకుల పరిమాణం మరియు పంపిణీ / అమ్మకం, ఒకవేళ ఇంకా సరుకు రాకపోయినట్లయితే అందుకు కారణాలకు సంబంధించిన సమాచారం అందించాలి. తద్వారా ఇందుకు సంబంధించిన సమస్యలేమైనా వుంటే గ్రామ సభ పరిష్కారం కోసం తగు నిర్ణయాలు తీసుకొనేందుకు వీరు సహకరించాలి.<br>✤ ఇందుకు సంబంధించి చౌక ధరల దుకాణం డీలర్ లేక సేల్స్ మ్యాన్ లేక డి.ఆర్.డిపో క్రెడిట్ కమ్ పర్చేజ్ అసిస్టెంట్స్‌కు జిల్లా పౌర సరఫరాల అధికారి (డి.ఎస్.ఒ.) మరియు రీజనల్ మేనేజర్ / జి.సి.సి. మేనేజర్ల ద్వారా ఆదేశాలు జారీ కావాలి. | | |
| 8. | **అంగన్వాడి కేంద్రాల పనితీరు :**<br>✤ అంగన్వాడి పని తీరుపై సమీక్షాధికారం గ్రామ సభకు అప్పగించబడింది.<br>✤ అంగన్వాడి టీచర్ మరియు వర్కర్ గ్రామ సభ సమావేశాలకు హాజరవుతుండాలి. గ్రామంలోని పిల్లలందరూ సెంటర్‌లో చేరేటట్లు మరియు ఐ.సి.డి.ఎస్.ప్రాజెక్టు అధికారుల నుండి ఆహార వస్తువుల సరఫరా సక్రమంగా జరిగేటటుచూడడంలో గ్రామ సభ సహకారాన్ని పొందుతుండాలి.<br>✤ అంగన్వాడీ సెంటర్లకు బడ్జెట్టును గ్రామ సభ ఆమోదించాలి. గ్రామ సభ ఆమోదం కోసం అంగన్వాడీ సెంటర్ల బడ్జెట్టును ఐ.సి.డి.ఎస్. అధికారులు జి.ఎస్. ముందుంచాలి. | **పెసా నియమం (4)** (xi) (h) **మరియు నియమం 8 (vi) (iv) (a)** | **ప్రధాన కార్యదర్శి లేక మహిళావృద్ధి మరియు శిశు సంక్షేమశాఖ కమీషనర్** |
| 9. | **సామాజిక, ఆర్థిక ప్రణాళికలు/ కార్యక్రమాలు మొదలైన వాటి ఆమోదం :**<br>✤ సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధి కోసం చేపట్టబడే ప్రణాళికలు, కార్యక్రమాలు మరియు ప్రాజెక్టులు ఏవైనా గ్రామ పంచాయితీలచే గ్రామ స్థాయిలో అమలు కావడానికి ముందే అవి గ్రామ సభలచే ఆమోదింపబడాలి.<br>✤ గ్రామ అవసరాల అంచనా, గ్రామ అవసరాల ప్రాధాన్యతక్రమం యొక్క నిర్ణయంలో గ్రామ సభ కీలకపాత్ర వహించాలి.<br>✤ అన్ని రకాల ప్రభుత్వ సంస్థల అభివృద్ధి కార్యక్రమాల సక్రమ సమీక్షకు గ్రామ సభే సరైన విభాగము. | **పెసా నియమం (4) (xi) (n) & పెసా చట్టం, సెక్షన్ 242C (2)** | **ప్రధాన కార్యదర్శి / కమీషనర్లు / డైరెక్టర్లు, మత్స్యశాఖ, వ్యవసాయం, పశు సంవర్ధక శాఖ, ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమం, మహిళా, శిశు సంక్షేమం, బి.సి., ఎస్.సి. & గిరిజన సంక్షేమం, నీటి పారుదల మరియు పునర్నిర్మాణం, పునరావాసం, పి.ఆర్. & ఆర్.డి. శాఖలు మొదలగు వివరణ** |

**చందమామను ముద్దాడవచ్చు, ఎప్పుడు? (కలలో)**

| | | | |
|---|---|---|---|
| | ❖ సంబంధిత సంస్థ ఏదైనా ఒక కార్యక్రమం లేక ప్రణాళిక, లేక ప్రాజెక్టును తలపెట్ట దలచుకొన్నప్పుడు, కార్యక్రమ సందర్భం, సంబంధం, ప్రాముఖ్యత, దాని పూర్తి ఆర్థికపరమైన వివరాలతో సహా, గ్రామసభ బాగా చర్చించి తగిన నిర్ణయం తీసుకొనేందుకు వీలుగా అందరికీ సులభంగా అర్థమయ్యే ఒక సాదారణ భాషలో, మరీ ముఖ్యంగా వ్యవహారిక భాషలో దానికి సంబందించిన పూర్తి సమాచారాన్ని గ్రామసభ ముందుంచాలి.<br>❖ కాబట్టి గ్రామ పంచాయతీ, అదేవిధంగా ఇతర ప్రభుత్వ సంస్థలు, తమ కార్య క్రమాలు, ప్రణాళికలు మరియు ప్రాజెక్టులను అమలుపరచడానికి ముందు ఆ గ్రామ సభ క్రియాశీలక పరిశీలనకు, సమ్మతికి పూర్తి అవకాశం కల్పించేటట్లు, గ్రామసభ ఇచ్చిన సలహాలను తప్పక అనుసరించేటట్లు తగు ఆదేశాలను ఆయా సంస్థలకు తప్పక జారీ చేయాలి. | | |
| 10. | **అభివృద్ధి కార్యక్రమాల క్రింద లబ్దిదారుల గుర్తింపు మరియు ఎంపిక :**<br>❖ సంబంధిత శాఖలు పెసా చట్టం మరియు దాని నియమాలలో నిర్దేశించబడినట్లుగా వివిధ పేదరిక నిర్మూలన కార్యక్రమాలు మరియు పథకాల అమలులో గ్రామసభ గుర్తించి, ఎంపిక చేసిన జాబితాలోని లబ్దిదారులకే నిజంగా ఆ ప్రయోజనాలు కల్పించబడుతున్నాయో లేదో పరిశీలించిన తరువాతే ఆ కార్యక్రమాలకు నిధులు విడుదల చేయాలి.<br>❖ అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించి గ్రామంలోని ఆయా కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వ నియమాలు లేక లక్షణాలు లేక ప్రమాణాలకు అనుగుణంగానే గ్రామసభ లబ్దిదారుల జాబితాలను ఖరారు చేయాలి.<br>❖ సంబంధిత శాఖల అన్ని కార్యనిర్వాహక యంత్రాంగాలు లేక పంచాయితీ కార్యదర్శి ఎవరైతే వారు తాము నిధులను విడుదల చేయడానికంటే ముందు జి.ఎస్.చే ఆమోదించబడిన లబ్దిదారుల జాబితాను తప్పక సేకరించాల్సి ఉంటుందని ఆదేశించాల్సిన అవసరం వుంది.<br>❖ మత్స్యశాఖ, పశు సంవర్ధక శాఖ, వ్యవసాయం, ఉద్యానవన శాఖ, పట్టు పురుగుల పెంపకం, బి.సి./ఎస్.సి. & ఎస్.టి. సంక్షేమం, పి.ఆర్. & ఆర్.డి., నీటి పారుదల, | **ఎపి పెసా చట్టం 1998 సెక్షన్ (2) (ii) (f) & పెసా నియమం (4) (XIII)** | **ప్రధాన కార్యదర్శులు/ కమీషనర్లు / డైరెక్టర్లు, మత్స్యశాఖ, వ్యవసాయం, పశు సంవర్ధక శాఖ, ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమం, మహిళా, శిశు సంక్షేమం, బి.సి. ఎస్.సి. & ఎస్.టి సంక్షేమం, నీటి పారుదలశాఖ & ఆర్.ఆర్. పి.ఆర్. & ఆర్.డి. శాఖలు మొదలగునవి.** |

| | | | |
|---|---|---|---|
| | మహిళా, శిశు సంక్షేమం ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమం మొదలగు శాఖలకు సంబంధించిన ప్రాంతీయ మరియు జిల్లా స్థాయి అధికారులు అందరికీ తగు ఆదేశాలను జారీ చేయాలి. | | |
| 11. | **హెల్త్ సబ్ సెంటర్లు / ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పని తీరు:**<br>✤ హెల్త్ సబ్ సెంటర్ల పని తీరును సమీక్షించే అధికారం గ్రామ సభకు ఇవ్వబడింది.<br>✤ గ్రామ సభ తన సమావేశాలలో సబ్ సెంటర్స్ పని తీరు, ఆవాసం/ గ్రామంలో సిబ్బంది అందుబాటు, మందుల సరఫరా వంటి అంశాలపై చర్చించాలి, అలాగే ఆరోగ్య ఉప కేంద్రాల పనిలో మెరుగుదలకు తగు సలహాలను ఇస్తూ ఉండాలి.<br>✤ మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్స్, ఆశా వర్కర్స్, మరియు వైద్య అధికారి, దీని అధికార పరిధిలోకి వచ్చే ఇతర సిబ్బంది ఎవరైనా జి.ఎస్. ఇచ్చే నోటీసుపై దాని సమావేశాలకు హాజరు కావాలి, ఆరోగ్య ఉప కేంద్రాలు లేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పని తీరు గురించి అక్కడ వివరించాలి, అలాగే గ్రామ ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందిం చాల్సిన అవసరంపై గ్రామసభ ఇచ్చే సలహాలు, లేక ఇంకేమైనా సూచనలను తప్పక పరిగణలోకి తీసుకోవాలి.<br>✤ లేక సంబంధిత డి.ఎమ్. & హెచ్.ఒ. ద్వారా పి.హెచ్.సి.లో ఉండే మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్స్, ఆశా వర్కర్స్, మరియు వైద్య అధికారికి అవసరమైతే తగిన ఆదేశాలు ఇంకేమైనా జారీ చేయవచ్చు. | **పెసా నియమం (4) (xi) (i)** | |
| 12. | **పాఠశాలల పనితీరు :**<br>✤ పాఠశాలల పనితీరుపై సమీక్ష జరిపే అధికారం గ్రామ సభకు దఖలు పర్చబడింది.<br>✤ తమ ఆవాసం (గ్రామం) లో పాఠశాల పనితీరుపై ముఖ్యంగా 100% పిల్లలు పాఠశాలలో చేరడం, ఉపాధ్యాయులు, పిల్లల హాజరు, తదుపరి తరగతులలో పిల్లల ప్రవేశం, మధ్యలోనే పిల్లలు బడి మాని వేయడం, అలా బడి మానియడానికి కారణాలను తల్లిదండ్రుల నుండి తెలుసుకోవడం, సమస్యకు సాధ్యమైన పరిష్కారాలు, మెటీరియల్ సరఫరా, వసతి ఏర్పాటు, మధ్యాహ్న భోజన పథకం క్రమం తప్పక అమలు మొ. అంశాలపై గ్రామ సభ తన సమావేశాలలో చర్చిస్తుంది.<br>✤ పాఠశాలల పనితీరుపై సమీక్ష జరిపే అధికారం గ్రామసభకు దఖలు పర్చబడింది. | **పెసా నియమం (4) (xi) (j)** | **ప్రధాన కార్యదర్శి లేక డైరక్టర్ / పాఠశాల విద్యా కమీషనర్లు, పి.ఆర్. & ఆర్.డి. శాఖ మరియు ఎస్.డబ్ల్యూ & టి.డబ్ల్యూ శాఖలు** |

**పాపమని పాత చీర ఇస్తే, ఇంటి వెనుకకు పోయి మూర వేసిందట**

| | | | |
|---|---|---|---|
| | ❖ జి.ఎస్. కోరినప్పుడు గ్రామ సభ సమావేశాలకు హాజరు కావాలని, అలాగే స్కూలు పనితీరు, ఎదురవుతున్న సమస్యలు, లేక మరింకేమైనా, అలాగే సమస్యలు సత్వర పరిష్కారం కొరకు చేపట్టాల్సిన చర్యల గురించి ఆ సమావేశాల్లో వివరించవలసి వుంటుందని ప్రధాన ఉపాధ్యాయుడు లేక ఉపాధ్యాయులకు సంబంధిత శాఖ తగిన ఆదేశాలను జారీ చేయాలి.<br>❖ సమస్యల పరిష్కారం కొరకు జి.ఎస్. తీసుకొన్న తీర్మానాలపై సంబంధిత పాఠశాల కార్య నిర్వాహక అధికారులు తగు చర్యలు చేపట్టాలి.<br>❖ జి.ఎస్. సమావేశాలకు హాజరు కావాలని హెచ్.ఎమ్. మరియు ఉపాధ్యాయులకు డి.ఇ.ఒ.(అది ప్రభుత్వ పాఠశాల అయినట్లయితే), ఎమ్.పి.డి.ఒ./ఎమ్.ఇ.ఒ. (అది జెడ్.పి. లేక పి.ఆర్. పాఠశాల అయినట్లయితే), పి.ఓ./ టి.డబ్ల్యూ.డి. (అది టి.డబ్ల్యూ పాఠశాల అయినట్లయితే), ఏ.పి.టి. డబ్ల్యూ, ఆర్.ఇ.ఐ.ఎస్. (అది టి.డబ్ల్యూ పాఠశాల అయినట్లయితే) ద్వారా లేక ఇతర విద్యా సంస్థల విషయంలో సంబంధిత అధికారులచే తగిన ఆదేశాలు ఇవ్వాలి. | | |
| 13. | **సంక్షేమ వసతి గృహాల (హాస్టల్స్) పనితీరు :**<br>❖ గ్రామసభ తమ ఆవాస / గ్రామపరిధిలో గల సంక్షేమ వసతి గృహాల (హాస్టల్స్) పనితీరుపై చర్చిస్తుంది, ప్రత్యేకించి ప్రధాన కార్యాలయం (హెడ్ క్వార్టర్స్)లో వార్డెన్ అందుబాటు, అర్హత కలిగిన విద్యార్థులందరికి ప్రవేశం కల్పించడం, వసతి ఏర్పాట్లు, అవసరమైన వస్తుసామగ్రి సరఫరా, మెనూ (తినుబండారాల జాబితా) ప్రకారం ఆహారం సరఫరా, విద్యార్థుల ఆరోగ్యము, మరుగుదొడ్లు, మురుగు నీటి పారుదల, సురక్షిత మంచినీరు వంటి పారిశుద్య ఏర్పాట్లు, విద్యుత్తు సరఫరా మొదలైన వాటిని సమీక్షిస్తుంది.<br>❖ హాస్టల్స్ సంక్షేమ అధికారులు / గిరిజన సంక్షేమ శాఖ వార్డెన్స్, బి.సి. మరియు ఎస్.సి. సంక్షేమ విభాగాలు జి.ఎస్. నోటీసుపై గ్రామసభ సమావేశాలకు హాజరు అవ్వడమే కాకుండా, హాస్టల్స్ పని తీరు గురించి వారికి వివరించాలి. అలాగే ఏవైనా ఇతర అంశాలకు సంబందించి లేక హాస్టల్స్ నిర్వహణలో సమస్యల గురించి గ్రామసభ అడిగే ప్రశ్నలన్నిటికి సరైన సమాధానాలు చెప్పాలి. జి.ఎస్. చేపట్టే తీర్మానాలపై వీరు తగిన చర్యలు తీసుకోవాలి. తమ సమ్మతిని తెలియ జేయాలి. | **పెసా నియమం (4) (xi) (k)** | **ప్రధాన కార్యదర్శి లేక కమీషనర్ / డైరక్టర్స్ ఆఫ్ బి.సి. / ఎస్.సి. & ఎస్.టి. సంక్షేమం** |

| | | | |
|---|---|---|---|
| 14. | **త్రాగునీటి పథకాల ఏర్పాటు :**<br>❖ రక్షితనీటి సరఫరా పథకాల పనితీరుపై సమీక్షాధికారం గ్రామసభకు ఇవ్వబడింది.<br>❖ రక్షిత నీటి సరఫరా పథకాలు లేక బోరు బావి (చేతి పంపు) మొ. వాటి ద్వారా రక్షిత మంచినీటి సరఫరా, వాటి ఏర్పాట్లపనితీరు, వాటికి క్రమం తప్పక సేవలు లేక మరమ్మత్తుల అందుబాటు, చెరువులు మరియు నూతులలో క్లోరిన్ చల్లటం, ప్రత్యేకించి వేసవికాలంలో నీటి సరఫరా కొరకు ప్రత్యామ్నాయ వనరులు మరియు ఏర్పాట్ల వంటి అంశాలను గ్రామసభ చర్చిస్తుంది.<br>❖ గ్రామానికి చెందిన సంబంధిత కార్యనిర్వాహక అధికారులు గ్రామసభకు తప్పక హాజరై, రక్షిత మంచినీటి పథకాల అమలును గురించి వివరించాలి, గ్రామసభలు ఏవైనా సలహాలు, సూచనలు చేసినట్లయితే వాటిని తమ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి, సమస్యల పరిష్కారానికి మరిన్ని చర్యలకు సహకరించాలి.<br>❖ పి.ఆర్. లేక ఆర్. డబ్ల్యూ.ఎస్. లేక టి.డబ్ల్యూ. శాఖల క్రింది ఇంజనీరింగ్ డిపార్టుమెంట్స్ జిల్లా పంచాయతీ అధికారులు, ఎమ్.పి.డి.ఒ.లు., ఐ.టి.డి.ఏ.ల యొక్క పి.ఓ.లు మొ. వారి ద్వారా సంబంధిత కార్యనిర్వాహక సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేయాలి. | పెసా నియమం (4) **(xi) (l)** | **ప్రధాన కార్యదర్శి లేక పి.ఆర్. & ఆర్.డి డిపార్టుమెంట్ కమీషనర్, గిరిజన సంక్షేమం. అలాగే ఇంజనీర్స్ చీఫ్ ఆఫ్ ఆర్.డబ్ల్యూ. ఎస్., టి.డబ్ల్యూ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్.** |
| 15. | **విద్యుత్ సరఫరా ఏర్పాటు :**<br>❖ విద్యుత్తు శాఖ కార్యనిర్వాహక సిబ్బంది పనితీరును సమీక్షించే అధికారం గ్రామ సభకు ఇవ్వబడింది.<br>❖ క్రమం తప్పక విద్యుత్తు సరఫరా, ఇళ్లకు మరియు వ్యవసాయ పంపు సెట్లకు క్రొత్త కనెక్షన్స్ ఏర్పాటు వంటి అంశాలపై లైన్ మ్యాన్, అసిస్టెంట్ లైన్ మ్యాన్ మరియు ఇతర సహాయక సిబ్బందికి ఎమ్.డి., ట్రాన్సుకో / లేక ఇతర సంబంధిత అధికారులచే తగు ఆదేశాలు జారీ చేయబడాలి.<br>❖ సంబంధిత లైన్‌మ్యాన్ లేక పర్యవేక్షకుడు (సూపర్ వైజర్) గ్రామసభ సమావేశాలకు హాజరై, జి.ఎస్. చేసే తీర్మానాలపై తగు చర్యలు చేపట్టాలి. ఇందుకు ఎ.ఇ. ట్రాన్సుకో ద్వారా వీరికి సరైన ఆదేశాలు జారీ కావాలి. | పెసా నియమం (4) **(xi) (m)** | **ఎమ్.డి.ఎ.పి. ట్రాన్సుకో సంబంధిత డిస్కామ్స్ (DIS-COMS)** |
| 16. | **ఆయా కుటుంబాలపై ఒక సామాజిక, ఆర్థిక వివరణ (ప్రొఫైల్) ను అభివృద్ధిచేయుట :**<br>❖ జి.పి. పంచాయతీ కార్యదర్శి సహకారంతో జి.ఎస్. ప్రతి ఒక్క కుటుంబానికి ఒక సామాజిక, ఆర్థిక వివరణ పత్రాన్ని | పెసా నియమం (4) **(xii) (xiii)** | **ప్రధాన కార్యదర్శి లేక పి.ఆర్. & ఆర్.డి. కమీషనర్** |

**జంటగా ఉండి తిరగనది ఏది? (తిరగలి క్రింద కల్లు)**

| | | | |
|---|---|---|---|
| | అభివృద్ధి చేయాలి. దీనిలో గ్రామ మానవ మరియు సహజ వనరులు, విద్యా స్థాయిలు, భూమిలేని కుటుంబాలు, మహిళా ప్రధానమైన కుటుంబాలు, ఒక కుటుంబం ఇంతవరకు పొందిన ప్రయోజనాలు, ప్రస్తుత పరిస్థితిపై వివరాలు, గ్రామ సమస్యలు మరియు ప్రాధాన్యతలు వంటి వివిధ అంశాలు పి.ఆర్.ఎ. పద్ధతి ద్వారా సేకరించబడినవై ఉండాలి. లేదంటే అది గ్రామసభచే ఆమోదించబడాలి.<br>❖ గ్రామం / ఆవాసంలోని అన్ని కుటుంబాలకు సంబంధించి తయారుచేసిన సామాజిక, ఆర్థిక వివరణ పత్రం (ప్రొఫైల్) సహకారంతో గ్రామసభ వ్యక్తిగత మరియు గ్రామ అభివృద్ధి కార్యక్రమాల కొరకు తగిన కుటుంబాల గుర్తింపు మరియు అమలుకు కృషి చేస్తుంది. | | |
| 17. | **షెడ్యూల్డ్ ప్రాంతాలలో షెడ్యూల్డ్ తెగల భూముల అన్యాక్రాంతాన్ని అరికట్టడం మరియు అన్యాక్రాంతమైన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడం :**<br>❖ రికార్డులలో రైతుల పేర్లు సరిగా నమోదు అయ్యేటట్లు, అలాగే రికార్డులు సక్రమంగా నిర్వహించబడేటట్లు చూసేందుకు గ్రామసభ తన సమావేశాలలో గ్రామంలోని భూమి రికార్డులపై సమీక్షను చేపట్టవచ్చు.<br>❖ భూముల వివాదం విషయంలో గ్రామం లోని ఏయే భూములపై ఎవరెవరు వాస్తవంగా స్వాధీనం కలిగివున్నారో ఖచ్చితంగా ధృవీకరించేందుకు వీలుగా, రెవిన్యూ అధికారులు రెవిన్యూ రికార్డులలో మార్పులు చేస్తున్నప్పుడు లేక క్రొత్తవి నమోదు చేస్తున్నప్పుడు గ్రామసభ తీర్మానాలను తప్పక పరిగణలోకి తీసుకోవాలి.<br>❖ గిరిజనుల భూములు అన్యాక్రాంత కాకుండా నివారించుటకు, అన్యాక్రాంతమైన భూములను తిరిగి రాబట్టేందుకు మరియు గ్రామంలో భూవివాదాల పరిష్కారంనకు సంబంధించి గ్రామసభ సరైన నిర్ణయాలు తీసుకొనేందుకు సంబంధిత రెవిన్యూ అధికారులు రెవిన్యూ రికార్డులన్నిటిని గ్రామసభకు అందుబాటులో ఉంచాలి.<br>❖ భూమి అన్యాక్రాంతం లేక అన్యాక్రాంతమైన భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి సంబంధించి గ్రామసభ సాధికారత సాధించాలి, తద్వారా భూమి అన్యాక్రాంతం కేసుల గుర్తింపు, భూమికి సంబంధించిన అన్ని యాజమాన్యాల నమోదు, ఆయా పట్టాదారుల ఎస్.టి. హోదాలోని వాస్తవాల ధృవీకరణ లేక మరోరకంగా గిరిజనేతరులు ఎవరైనా గిరిజన మహిళ పేరు మీద భూమిని కొని, వాస్తవంగా ప్రయోజనాలను మాత్రం వారే అనుభవిస్తున్నారేమో తెలుసుకోవడం, భూమి | **పెసా నియమం (8) (III) (2 నుండి 10)** | **సి.సి.ఎల్.ఎ. (CCLA)** |

| | | | |
|---|---|---|---|
| | పరాయీకరణ పద్ధతులను భౌతికంగా పరిశీలించి తెలుసుకోవడం, భూమి కేటాయింపుల విషయంలో ప్రతిపాదిత ఎస్.టి లబ్దిదారుల జాబితాను ఆమోదించడం వంటి అంశాల్లో గ్రామసభ కీలకపాత్రను పోషించాలి.<br>✤ ఎ.పి.ఎస్.ఎ.ఎల్.టి.ఆర్. 1 ఆఫ్ 1959 క్రింద ఎప్పటికప్పుడు జరిగే సవరణలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో వాస్తవాలు మరియు జరుగుతున్న విషయాల గురించి అవసరమైన చర్యలను తీసుకోమని కోరుతూ గ్రామసభ సంబంధిత అధికారికి ఫిర్యాదు చేయవచ్చు.<br>✤ ఏ.పి. షెడ్యూల్డ్ ప్రాంత భూమి బదిలీ క్రమబద్దీకరణ 1 ఆఫ్ 59, సవరణ1 ఆఫ్ 70 ని మరింత పటిష్ఠంగా అమలు పరచేందుకు 'పెసా' నియమాల క్రింద గ్రామసభ క్షేత్రస్థాయి విచారణ సంస్థగా ఏర్పాడుకాబడింది.<br>✤ ఒకవేళ గిరిజనేతరుడు తాను అనుభవిస్తున్న భూమి నుండి ఖాళీ చేయవలసిందిగా కోర్టు నుండి తనకు వ్యతిరేకంగా ఉత్తర్వు (ఆర్డర్) పొంది కూడా అదే భూమిలో కొనసాగుతున్నా లేక భూమి బదిలాయింపు నిబంధనలు 1 ఆఫ్ 70ని అతిక్రమించి భూములను అనుభవిస్తున్నా, తగు చర్యలు తీసుకొనేందుకు (అన్యాక్రాంత భూములను తిరిగి స్వాధీనం చేసు కొనేందుకు) గ్రామసభ తన అధికారంలో భాగంగా ఏ.పి. షెడ్యూల్డ్ ప్రాంత భూమి బదిలాయింపు నిబంధనలు 1 ఆఫ్ 78 (సవరణ), సెక్షన్ 6(ఎ) నిబంధన క్రింద పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చు.<br>✤ ఈ నేపద్యంలో గిరిజన మరియు గిరిజనేతర భూమి తగాదాల్లో ఇరు పక్షాల హక్కుల నిర్ణయం విషయంలో ఆర్.డి.ఒ., స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (టి.డబ్ల్యూ) లకు తగు ఆదేశాలను జారీ చేయాల్సివుంది. | | |
| 18. | **లబ్దిదారులకు అసైన్‌మెంట్ భూమి పట్టాల మంజూరు :**<br>✤ ప్రభుత్వ భూముల కేటాయింపుల కొరకు లబ్దిదారుల జాబితాను గ్రామసభ ఆమోదించాలి.<br>✤ కాబట్టి సంబంధిత తాశీల్దారు లేక ప్రభుత్వంచే ఏర్పాటైన అసైన్మెంట్ కమిటీ ప్రభుత్వ భూములను గిరిజనులకు కేటా యింపుకు సంబంధించిన ప్రతిపాదనలను తయారుచేసి, ఆమోదం కోసం జి.ఎస్. ముందుంచాల్సిన అవసరం వుంది.<br>✤ షెడ్యూల్డ్ ప్రాంతాలలో ప్రభుత్వ భూములను గిరిజనులకు కేటాయించే విషయంలో తాశీల్దారులు మరియు ఆర్.డి.ఒ.లు తగు ఆదేశాలు జారీ చేయాలి. | **పెసా నియమం (8) (III) (1) (e)** | **సి.సి.ఎల్.ఎ. (CCLA)** |

**బంగారము పళ్ళెమునకైనా గోడ చేర్పు ఉండాలి**

| | | | |
|---|---|---|---|
| 19. | **మద్యం దుకాణాలు మరియు ఇతర ఎక్సైజ్ అంశాలలో నిర్ణయాలు :**<br>✤ గ్రామంలో ఒక మద్యం (లిక్కర్) తయారీ యూనిట్టు ఏర్పాటు; గ్రామంలో ఒక మద్య దుకాణం తెరవడానికి లైసెన్స్ మంజూరు; మరియు వినియోగదార్ల అలవాట్లు మరియు మతపరమైన వేడుకలు, పండుగల దృష్ట్యా గ్రామంలో అనుమతించదగ్గ సంప్రదాయ మద్యం పరిమాణం నిర్ణయం మరియు అనుమతి వంటి అంశాలకు సంబంధించి ఎక్సైజ్‌శాఖ గ్రామసభను సంప్రదించి, దాని తీర్మానాలకు అనుగుణంగా వ్యవహరించాలి.<br>✤ మత్తు పదార్థాల తయారీ మరియు అమ్మకం కొరకు లైసెన్స్ మంజూరు, లైసెన్స్ కాలపరిమితి, లైసెన్స్ రెన్యూవల్ కొరకు షరతులు, రిటైల్ దుకాణాల సంఖ్య, మద్యం దుకాణాలు తెరిచే మరియు మూసే సమయాలు, తయారైన సరకు అమ్మకం మరియు వాటి అమ్మకంపై నిషేధం మొదలైన అంశాలకు సంబం ధించిన లేక గ్రామసభ సరైనవి మరియు తప్పనిసరి అనుకొన్న ఇతర ఏవైనా నిర్ణయాలను గ్రామసభ తీసుకోవచ్చు. ఆయా నిర్ణయాలకు అనుగుణంగా సంబంధిత శాఖల అధికారులు నడుచుకోవాలి.<br>✤ మత్తుపదార్థాల వాడకంపై నిషేధం విధింపు మొదలైనవి మరియు వినియోగం విషయంలో గ్రామసభ నిర్ణయమే అంతిమం, కాబట్టి పెసా నియమాలు 2011 నిర్దేశాలకు ఎక్సైజ్‌శాఖ తప్పక కట్టుబడి ఉండాలి.<br>✤ అందువల్ల ఎక్సైజ్ అధికారులకు జి.ఎస్. నిర్ణయాలను ఎంతమాత్రం అతిక్రమించ కుండా ఉండేందుకు ఆదేశాలు ఇవ్వాలి. లేక ఈ పెసా నియమాన్ని ఖచ్చితంగా పాటించేందుకు ఇంకేమైనా సరైన సూచనలు ఉన్నట్లయితే వాటిని కూడా ఎక్సైజ్ సూపరింటెండెంట్స్ ద్వారా ఎక్సైజ్ సర్కిల్ ఇనస్పెక్టర్లకు జారీ చేయాలి. | పెసా నియమం (8) (I) (A నుండి D) | ప్రధాన కార్యదర్శి లేక కమీషనర్, ప్రొహిబిషన్ & ఎక్సైజ్‌శాఖ |

(తరువాయి భాగం వచ్చే సంచికలో...)



గిరిజన రోగుల గోడు వినరండీ!

హాస్టళ్లలో అయోమయం-ఇంటికెళ్లినా భయం భయం

గిరిజన విద్యార్థులపై

ఆదివాసీ హక్కుల్ని కాలరాసే యత్నాలను ప్రతిఘటిస్తాం

## వార్తలు - విశేషాలు

## కొండకుమ్మరలకు ఎస్.టి. గుర్తింపు కొరకు భారత రాష్ట్రపతికి విన్నపం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పాడేరు డివిజన్‌లో విస్తరించివున్న కొండకుమ్మర్లను షెడ్యూల్డ్ తెగల (ఎస్.టి.) జాబితాలో చేర్చడం విషయమై తగు చర్యలను తీసుకోవలసిందిగా అభ్యర్థిస్తూ, భారత రాష్ట్రపతి భవనము నందు గల సామాజిక న్యాయం మరియు సాధికారిత మరియు హోమ్ శాఖ మంత్రిత్వ కార్యాలయాలకు కొండకుమ్మర ఎస్.టి. గుర్తింపు సాధన సంఘ బృందం గతములో లేఖ పంపడమైంది. అలాగే 07-12-17తేదిన భారత రాష్ట్రపతి శ్రీ రామనాథ్ కోవింద్ విశాఖపట్నాన్ని సందర్శించిన సందర్భంగా కూడా, ఈ బృందం ఆంధ్ర వనవాసీ కళ్యాణ్ ఆశ్రమ ఆధ్వర్యంలో ఆయనను కలిసి, కొండకుమ్మర్లను షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చేందుకు సత్వర చర్యలను చేపట్టాలని కోరింది. ఈ బృందంలో రామారావు దొర, వి. మోహనరావు, ఎ. ప్రసాద్ తదితర్లు ఉన్నారు.

కొండకుమ్మర్లను షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చాలనే డిమాండ్ గత నాలుగు దశాబ్దాల కాలం నుండి నలుగుతూవున్న అంశమని, స్థానిక గిరిజనులు సహితం కొండకుమ్మర్లను గిరిజనులుగానే భావిస్తారని, ఈ విషయాన్ని ధృవీకరిస్తూ, పాడేరు ఏజెన్సీ పరిధిలో గల 48 గ్రామసభల్లోనూ, 6 మండల పరిషత్ జనరల్ బాడీ సమావేశాల్లోనూ ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందని సదరు బృందం ఈ సందర్భంగా భారత రాష్ట్రపతికి తెలియజేసింది. అయితే ఈ దస్త్రం (ఫైల్) మొత్తం సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని రాష్ట్రపతి బృందానికి హామి ఇచ్చారు. లేఖ నం. 18/12/పి. (1)/2017, తేది 15-12-17 ద్వారా ఆయన ఈ విషయాన్ని పై రెండు మంత్రిత్వ శాఖల పరిశీలనకు పంపుతూ, అదే సమాచారాన్ని బృందానికి అందించారు.

ఈ విషయమై ఇంత వేగంగా స్పందించినందుకు మా కొండకుమ్మర్లంతా భారత రాష్ట్రపతికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుకొంటూ, హర్షం వ్యక్తపరుస్తున్నాము. ఈ చర్యతోనైనా మా ఈ చిరకాల సమస్యకొక పరిష్కారం లభించగలదని భావిస్తున్నాం.

**ఎ. ప్రసాద్,** అధ్యక్షులు
కొండకుమ్మర ఎస్.టి. గుర్తింపు సాధనా సంఘం

## ఆదివాసీ యువతకు స్వయం ఉపాధి శిక్షణ

లయ సంస్థ ఆదివాసీ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచేందుకు వీలుగా, స్వయం ఉపాధి పనుల్లో ప్రత్యేక శిక్షణలను ఏర్పాటు చేస్తున్నట్లుగా అడ్డతీగలలోని ప్రాజెక్టు లయ కో-ఆర్డినేటర్ జి. బుల్లియ్య తెలియజేసారు. దీనిలో భాగంగా 14-12-2017 నుండి 24-12-2017 వరకూ పది రోజుల పాటు స్థానిక వనంతరం కార్యాలయంలో మండలంలోని సోమన్నపాలెం, ధాన్యంపాలెం, దాకోడు గ్రామ పంచాయితీలకు చెందిన 12 మంది ఆదివాసీ యువతకు ఎలక్ట్రీషియన్ మరియు ప్లంబింగ్ అంశాలపై శిక్షణ ఏర్పాటు చేశామన్నారు. ఎలక్ట్రీషియనుకు సంబంధించి హౌస్ వైరింగ్, కేబుల్స్ అసెంబ్లింగ్, మీటర్ ఫిట్టింగ్, ఇన్వర్టర్ కనెక్షన్స్, ప్లంబింగుకు సంబంధించి పైప్స్ కనెక్షన్, వాటర్ సప్లయి, అసెంబ్లింగ్ వంటి అంశాల్లో వీరికి తగు నైపుణ్యాలను, మెలకువలను నేర్పించడమైంది. శిక్షణను పూర్తి చేసిన యువతకు పనిముట్లతో కూడిన 'టూల్‌కిట్స్' కూడా అందజేసామని ఆయన చెప్పారు.

**జీవం లేని గుర్రం ఎక్కి జిగడ కొరడా చేతబట్టి ఆకులు లేని అడవిలో వేటాడబోయెను? (దువ్వెన)**

స్థానికంగా ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల ఆదివాసీ యువత ఇతర ప్రాంతాలకు వివిధ పనుల కోసం వలస పోతున్నారు. వారు ఏజెన్సీలోనే స్వయం ఉపాధి పొందేలా అవకాశాలు కల్పించడం ఈ శిక్షణా కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ప్రస్తుతం ఆదివాసీ ప్రాంతాలలో రక్షిత మంచినీటి పథకాలు (వాటర్ ట్యాంక్ నిర్మాణాలు), గృహ నిర్మాణ పనులు ఎక్కువగా జరుగుతున్నాయి. కాబట్టి ఎలక్ట్రిషియన్ మరియు ప్లంబింగ్ పనులకు మంచి డిమాండ్ ఉంది. అందువల్ల శిక్షణ పొందిన యువతకు ఈ పనుల్లో స్వయం ఉపాధి లభించే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో లయ సిబ్బందితో పాటు పలువురు ఆదివాసీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఇ. గౌరీశంకర్**

లయ, అడ్డతీగల

# వలస ఆదివాసీల సమస్యల పరిష్కారంలో ఒక కార్యకర్త కృషి

శ్రీకాకుళం జిల్లా, సీతంపేట మండలం, పూతికవలస పంచాయితీ, ఈతమానుగూడ గ్రామం నుండి దాదాపు 30 సవర ఆదివాసీ కుటుంబాలు వీరఘట్టం మండలం, హుస్సేన్‌పురం పంచాయితీకి 2011 ఏప్రిల్ నెలలో వలస వచ్చేశాయి. వీరు వలస వచ్చేయడానికి అక్కడ త్రాగడానికి మంచినీరు లేకపోవడం, సాగు చేసుకోవడానికి భూమి లేకపోవడం ప్రధాన కారణాలు. వీరు హుస్సేన్‌పురం పంచాయితీలోని అటవీ భూముల్లో గుడిసెలు వేసుకొని నివాసం ప్రారంభించగా, అటవీశాఖ వారు గుడిసెలను తగులబెట్టి వారిపై దౌర్జన్యం మొదలు పెట్టారు.

అప్పుడు వారంతా ఆ ప్రాంతంలో సామాజిక సేవ నిర్వహిస్తున్న 'యువ గిరి మిత్ర సేవా సంఘం' అధ్యక్షుడు నిమ్మక నాగేష్‌ను కలసి, తమ బాధలను విన్నవించుకొన్నారు. అప్పటి నుండి నాగేష్ తరచూ వారి ప్రాంతాన్ని సందర్శిస్తూ, వారికి అవసరమైన కనీస సౌకర్యాల ఏర్పాటుకు, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో సంప్రదింపులను ప్రారంభించారు. మరోప్రక్క సమస్యను ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ సంఘాల సమాఖ్య దృష్టికి తీసుకొనిరాగా, శ్రీకాకుళం మరియు విజయనగరం జిల్లాల సమాఖ్య ప్రతినిధులు కూడా ఆ ప్రాంతాన్ని సందర్శించి, వారి సాధక, బాధలను తెలుసుకొని వారికి తమ పూర్తి సంఘీభావాన్ని, మద్దతును తెలియజేసారు.

ఈ క్రమంలోనే వారు తామున్న ప్రదేశానికి 'శాంతిగూడ' అని పేరు పెట్టుకొని జీవనం సాగించసాగారు. నాగేష్ వీరఘట్టంలోని మండలస్థాయి అధికారులతో పలుమార్లు సంప్రదింపులు జరిపి, వారికి కనీస అవసరాలైన త్రాగునీరు, అలాగే కనీస ఆహార భద్రతకు 28 కుటుంబాలకు రేషన్ కార్డులు మరియు ఉపాధి హామీ కార్డులు, గ్రామానికి విద్యుత్తు సౌకర్యం కల్పించగలిగాడు. అంతేకాకుండా వారంతా ఎంతో కొంత జీవనోపాధిని పొంది బ్రతుకు బండిని సాఫీగా నడిపించుకొనేందుకు వీలుగా ఆ ప్రాంతంలో వారు సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూములకు పట్టాలు ఇప్పించే ప్రయత్నాలు కూడా మొదలు పెట్టాడు. 28 మందిచే దరఖాస్తులు చేయించగా, ఇప్పటి వరకూ 10 మందికి సుమారుగా 55 ఎకరాల భూమికి కొండపోడు పట్టాలు లభించాయి. మిగతా వారి దరఖాస్తులు అధికారుల పరిశీలనలో ఉన్నాయి. అలాగే ఈ గ్రామంలోని పిల్లలందరినీ దగ్గరలో ఉన్న నీలంపేట పాఠశాలలో చేర్పించాడు. గ్రామానికి అవసరమైన ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటు కొరకు సీతంపేట ఐ.టి.డి.ఎ. అధికారులతో వ్యవహారం కొనసాగుతుంది. అన్ని విషయాలు పరిశీలించి, సౌకర్యాల ఏర్పాటుకు చర్యలు చేపడతామని అధికార్లు హామి ఇచ్చారు. ఈ విజయాలు సాధనలో ఎందరో అధికార్లు, గ్రామ పెద్దలు, ముఖ్యంగా మండంగి ఫిలిమో, సవర రమేష్ వంటి వారి సహకారం ఎంతో ఉందని నాగేష్ పేర్కొన్నారు.

**టి. కాంతారావు**

ఫీల్డ్ కో-ఆర్డినేటర్, లయ

విజయనగరం & శ్రీకాకుళం ప్రాంతం

స్వస్త్ భారత్ నిర్మాణ్‌లో భాగంగా మన్యంలో పనిచేసే స్వచ్ఛంద సేవాసంస్థలకు ఆహ్వానం పేరుతో శ్రీ వేరివాన్ చంద్రశేఖర్, చట్టి ఆశ్రమం నుండి ఒక ఈమెయిల్‌ను పత్రికకు పంపారు. ఈ సమాచారం 'మన్నెంలో' పత్రిక ద్వారా ఇతర సంస్థలకు అందించవలసినదిగా కోరారు.

ప్రకృతితో జీవించండి! కాన్సర్‌ను దూరం ఉంచండి!! అనేది ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం కాగా, ఆచరణ ద్వారా శిక్షణ, ప్రతి సంస్థ నుండి ఒకరు లేక ఇద్దరికి శిక్షణ పొందే అవకాశం ఉంటాయని, జనవరి 1, 2018 నుండి ఈ శిక్షణ మొదలై 3 నెలలు ఉంటుందని, మూడవ నెల నుండి నెలకు 500–1000 రూపాయలు ఉపకార వేతనం ఉంటుందని ఈమెయిల్ ద్వారా తెలయవచ్చింది. మరికొంత సమాచారం కొరకు క్రింది బ్రోచర్‌ను చూడవచ్చు. ఆసక్తిగలవారు పూర్తి వివరాల కొరకు క్రింది చిరునామాలోని ఈమెయిల్స్ లేక ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

# A WORLD WITHOUT CANCER

***Live without fear of cancer - be a 'Cancer Naturalist'!***

Cure yourself of cancer the natural way, instead of spending thousands or even lakhs of rupees. We offer you a place to stay for a reasonable duration while you recover from your disease, at NO COST to you, except for your to and fro travel.

You can stay with us till you gain the confidence and wisdom to practice this unique treatment on your own when you return.

Our experience has shown us that a cancer-diagnosed person can get cured without the trauma of operation and radiation. We understand that treatments using Trophoblast, Vitamin B-17 and Laetrile are very effective in cancer cure. We understand what healing and nourishing food, and even doing agricultural work, is a better way of dealing with cancer.




In July 2017, medical doctors gave me the prognosis that I will live from 6 months to one year. It has been diagnosed that I have cancer in my liver at the head of the bile duct. But, I am confident that I will not die of cancer; I will prove that the disease can be defeated.

Let us start from our Aashramam in Chatti and establish as many centers for mutual learning. Let us talk less theory and do more practicing. We have a lot of information which needs to be professionally systematized, and also create a working model of practice that can be widely emulated. Let us 'sustain' humanity without Cancer and, the fear of cancer. My inspiration is work of G. Edward Griffin, which is available in websites, books and documentaries. I urge you to consider the evidence provided there.

Here's to a world without cancer!

**V.B.Chandrasekaran**


## MAHATMA GANDHI SABARI AASHRAMAM

Chatti Post, Chinthur Mandalam, East Godavari District, Andhra Pradesh- 507 129

Email: verivaan2049@yahoo.com, gocancernaturalist@gmail.com, Mobile: 9490109328, 8297976970